
తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట | జోగులాంబ గద్వాల | వనపర్తి | నారాయణపేట | నాగర్ కర్నూల్
మంగళవారం
19 ఆగస్టు 2025
పేజీలు : 10

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్
# పోరాటాలు మరువలేనివి

**- సంగారెడ్డిలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహావిష్కరణ**
**- మంత్రి దామోదర్ రాజనర్సింహ**



**సంగారెడ్డి ప్రతినిధి, ఆగస్టు 18 (జనం సాక్షి)**
సర్దార్ సర్వాయి పాపన్న పోరాటాలు, త్యాగాలు మరువలేనివని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ సర్దార్ సర్వయి పాపన్న గౌడ్ 375వ జయంతి ఉత్సవం పురస్కరించుకొని, సంగారెడ్డి కలెక్టరేట్ ఎదుట ఏర్పాటు చేసిన నూతన విగ్రహాన్ని సోమవారం తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు సైన్స్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆవిష్కరించారు. అనంతరం విగ్రహానికి పూలమాల వేసి జయంతోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సర్దార్ సర్వయి పాపన్న పోరాటాలు, త్యాగాలు వెనకబడిన వర్గాల గౌరవాన్ని కాపాడటమే కాకుండా సామాజిక సమానత్వానికి మిగతా 2లో..







# భారీ వర్షాలతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలి


**కిష్టాపూర హాల్దీ వాగు పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**తూప్రాన్ ఆగస్టు 18 (జనం సాక్షి):**
మెదక్ జిల్లాలో కూర్చున్న భారీ వర్షాలకు ప్రజల ప్రభుత్వం గా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్రాజ్ జిల్లా ప్రజలకు సూచించారు. తూప్రాన్ మండలంలోని కిష్టాపూర్ శివారులో ఉధృతంగా ప్రవహిస్తున్న హాల్దీ వాగు పరిస్థితిని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రత్యక్షంగా పరిశీలించారు. వరదనీటి ప్రవాహం కారణంగా పరిసర గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్‌తో పాటు తహసిల్దార్ శ్రీనివాస్ ఆర్.ఐ., నీటిపారుదల శాఖ అధికారి లు కూడా పర్యటించి వాగు తీర ప్రాంతాల పరిస్థితిని అంచనా వేశారు. వాగు నీటి మట్టం పెరుగుతున్న నేపథ్యంలో రహదారులు, తక్కువ స్థాయిలో ఉన్న వంతెనలు, వ్యవసాయ భూములపై ప్రభావం ఏ మేరకు ఉందో అధికారులు సమీక్షించారు. జిల్లా ప్రజలకు కలెక్టర్ రాహుల్ రాజ్ హెచ్చరిక జారీ చేస్తూ.. వాగు తీరాలకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని, అవసరమైతే లో తట్టు ప్రాంత ప్రదేశాల్లో నివసించే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే చర్యలు తీసుకుంటామని తెలిపారు. తహసిల్దార్ మాట్లాడుతూ స్థానిక వి.అర్.ఓ, వి.అర్.ఏ ల తోపాటు రెవెన్యూ ఇన్స్పెక్టర్ లు ముమ్మరంగా పర్యవేక్షణ చేయమని ఆదేశించామని పేర్కొన్నారు. నీటిపారుదల శాఖ అధికారులు వాగు నీటి ప్రవా హాన్ని నిశితంగా గమనిస్తు న్నట్లు వెల్లడించారు. మొత్తం పరిస్థితి నియంత్రణలోనే ఉన్నప్పటికీ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సూచించారు.
మిగతా 7లో..

## చేర్యాల రెవెన్యూ డివిజన్ కోసం జేఏసీ ర్యాలీ

**చేర్యాల ఆగష్టు 18 (జనంసాక్షి) :** చేర్యాలను ఒరేయ్ నిన్ను డివిజన్ సాధనకోసం సోమవారం జేఏసీ చైర్మన్ వకులభరణం నర్సయ్య పంతులు ఆధ్వర్యంలో చేపట్టిన బైక్ ర్యాలీ వెచరేణిలో ప్రారంభమై తాడూర్, చిట్యాల, దానంపల్లి, కమలయాపల్లి, అర్జునపట్ల, దొమ్మాట, గుర్జకుంట, చేర్యాల, ఆకునూరు, రాంపూరు వరకు సాగింది. అనంతరం చేర్యాల తహసీల్దార్ దిలీప్ నాయక్‌కు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా జేఏసీ నాయ కులు మాట్లాడుతూ.. చేర్యాల రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కోసం గత 8 సంవత్సరాల నుండి అనేక రకాలుగా పోరాటం చేయడం జరిగిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట ఇచ్చి మర్చిపోయారని అన్నారు. మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి చేర్యాలలో నిరాహార దీక్ష చేశారని, ఎంపీ చామలకిరణ్ కుమార్ రెడ్డి ఎన్నికల సమయంలో తమ ప్రభుత్వం రాగానే డివిజన్ ఇస్తాము అని ఓట్లు ఎయించుకొని మాట నిలబెట్టుకోలేక పోయారని విమర్శించారు. ఈ ర్యాలీలో ముస్త్యాల బాలనర్సయ్య, ఆముదాల మల్లారెడ్డి, బూరుగు సురేష్, వడ్లకొండ సంజీవులు, పుర్మ నారాయణ రెడ్డి, భూమిగారి రాజేందర్, ముస్త్యాల నాగేశ్వర్, కర్ణాకర్, వెంకట్ మావో, తిరుపతి రెడ్డి, మల్లేశం, మాజీ ఏఎంసి చైర్మన్ మల్లేశం, ఎల్లారెడ్డి, సత్తిరెడ్డి, సంతోష్, మంద యాదగిరి, నవీన్ రెడ్డి, శ్రీనివాస్, చుక్కరెడ్డి, దుర్గయ్య, రాళ్ల బండి శశిధర్, పాండు, ప్రవీణ్, మానస, దుర్గారెడ్డి, మధుసూదన్ రెడ్డి, వెంకటరెడ్డి, తిరుపతి గౌడ్, కొండయ్య,శ్రీహరి నాయకులు ప్రజాసంఘాలు ప్రజలు పాల్గొన్నారు.



## చంద్లాపూర్ గ్రామంలో విషాదం

**విద్యుత్ షాక్‌తో తండ్రి, కొడుకు మృతి**

**దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు**

**సిద్దిపేట, ఆగస్టు 18 (జనం సాక్షి)**



సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం గంగపూర్ గ్రామానికి చెందిన చంద్లపూర్ లో వినివాసం ఉంటున్నా మూర్తి గజేందర్ రెడ్డి, కొడుకు రాజిరెడ్డి గంగపూర్ గ్రామంలో వారి వ్యవసాయ భూమీ వద్ద విద్యుత్ షాక్‌తో మృతి చెందగా మృతి పట్ల మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు తీవ్ర దిగ్భ్రాంతి ని వ్యక్తం చేసారు. దురదృష్టవశాత్తు రైతులు తండ్రి కొడుకులు మృతి తనకు ఎంతో కలిచివేసిందని ఆవేదన చెందాడు. మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసారు. కుటుంబానికి రైతు బీమా అందేలా చూడాలని వ్యవసాయ అధికారులతో మాట్లాడారు. విద్యుత్ శాఖ ద్వారా ప్రమాద బీమా అందేలా చూడాలని విద్యుత్ శాఖ అధికారులతో హరీష్ రావు మాట్లాడి కుటుంబానికి అన్నివిధాలుగా అండగ ఉంటానని భరోసానిచ్చారు. శోక సంద్రంలో ఉన్న కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. తక్షణ సహాయం కింద రూ.10వేలు ఆర్థిక సహాయాన్ని పార్టీ నాయకుల తో కుటుంబానికి అందించారు.



# కర్ని వెళ్ళే దారిలో రాకపోకలను నిలిపివేయండి

**జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**

**మక్తల్, ఆగస్టు 18 (జనంసాక్షి)**
మక్తల్ మండలం కర్ని గ్రామానికి వెళ్లే దారిలో కల్వర్టు పై పారుతున్న వరద నీటి ఉధృతి తగ్గే వరకు ప్రజల రాకపోకలను నిలిపి వేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. సోమవారం మక్తల్ మండలంలోని కర్ని గ్రామానికి వెళ్లే దారిలో కల్వర్టుపై పారుతున్న వరద నీటి ప్రవాహాన్ని ఆమె పరిశీలించారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తుండటంతో కర్నీ గ్రామానికి ఎగువ ప్రాంతంలో ఉన్న టేకుల పల్లి, రుద్ర సముద్రం, గొల్ల పల్లి గ్రామాల చెరువులు నిండి అలుగు పడుతున్నాయని, ఆయా చెరువుల అలుగు నీరు కర్నీ గ్రామ కల్వర్టుపైకి చేరి మిగతా 3లో..

# సర్దార్ సర్వాయి పాపన్న పోరాటాలు, త్యాగాలు మరువలేనివి

మార్గదర్శకమయ్యాయని అన్నారు. ఆయన జయంతిని రాష్ట్ర స్థాయి వేడుకలుగా జరపడం గర్వకారణమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిజిఐఐసి చైర్మెన్ నిర్మలా జగ్గారెడ్డి, సంగారెడ్డి నియోజకవర్గం శాసన సభ్యులు చింతా ప్రభాకర్, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్,అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, సంఘాల ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

### బహుజనుల ఆశాజ్యోతి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

**మండల కేంద్రంలో ఘనంగా పాపన్న గౌడ్ జయంతి**

**- పిఎసిఎస్ చైర్మన్ కోల రమేష్ గౌడ్**



**నంగునూరు,ఆగస్టు 18 (జనం సాక్షి)**
సిద్దిపేట జిల్లా నంగూనూర్ మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి నంగూనూర్ గ్రామ శాఖ గౌడ సంఘం అధ్యక్షులు జాగీరు ఎల్లగౌడ్ సోసైటీ చైర్మన్ కోల రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో పాపన్న గౌడ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా సోసైటీ చైర్మన్ కోల రమేష్ గౌడ్ మాట్లాడుతూ నాడుగోల్కొండ స్వాధీనం చేసుకొని సాటిలేని యుద్ధ నైపుణ్యాలతో బహుజనులను కులవృత్తులను ఏకం చేసిన గొప్ప వ్యక్తి పాపన్న గౌడ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కోల మహేందర్ గౌడ్, కోలశ్రీధర్ గౌడ్, కోల ఉమాకర్ గౌడ్, బూరుగు నర్సిములు గౌడ్, కోల యాదగిరి గౌడ్, ఖాతా నర్సిములు గౌడ్, ముష్మీర్ పరశురాములు గౌడ్ గోనేపల్లి సిద్దేశ్వర్ గౌడ్, గోనేపల్లి శివగౌడ్, కోల సతీష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, కృష్ణ, వంశీ, రాము కోల కనకయ్య గౌడ్ బుర్ల శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### బహుజనుల ధీరుడు సర్వాయి పాపన్న గౌడ్ పాపన్న గౌడ్

**- శాసన సభ్యులు యెన్నం శ్రీనివాస రెడ్డి,**
**జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**

**మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్టు 18(జనం సాక్షి) :** పీడితులు, బహుజనులు ఏకమై పోరాడితే రాజ్యాధికారం సాధించవచ్చని నిరూపించిన సామాన్యుడు, గొప్ప బహుజన విప్లవకారుడు, ధీరుడు సర్వాయి పాపన్న గౌడ్ అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా మహబూబ్ నగర్ నగరం పద్మావతి కాలనీ, గ్రీన్ బెల్ట్‌లో ఉన్న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ విజయేందిర బోయితో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. పాపన్న గౌడ్ స్పూర్తి నేటి యువతకు ఆదర్శంగా ఉండేలా ట్యాంక్ బండ్‌పై ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్ నేతృత్వంలో శంకుస్థాపన చేసుకుంటు న్నామని, తెలంగాణ లో ప్రతి గ్రామ గ్రామాన ఆయన విగ్రహాలు ఏర్పాటు చేసి ఆయన చరిత్ర భవిష్యత్ సమాజానికి తెలిసేలా ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన స్పష్టం చేశారు.



### పాపన్న గౌడ్ పోరాట పటిమను స్ఫూర్తిగా తీసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**

బడుగు బలహీనవర్గాలు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాట పటిమను ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. బహుజన రాజ్యాన్ని స్థాపించిన మొట్ట మొదటి మహా యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సాధారణ కుటుంబంలో జన్మించి పశువుల కాపరిగా, గీతా కార్మికుడిగా తన ప్రస్థానంలో భాగంగా అణచివేత, వివక్షకు వ్యతిరేకంగా పోరాటం సలిపిన మహాయోధుడని కొనియాడారు. మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, టి పిసిసి ప్రధాన కార్యదర్శి మిథున్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ డిసిసి ఉపాధ్యక్షులు సత్తూరు చంద్రకుమార్ గౌడ్, ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, నాయకులు సిజె బెనహార్, బిసి డెవలప్మెంట్ ఆఫీసర్ ఇందిర, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

### బహుజనుల ఆత్మ గౌరవానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

**సర్వాయి పాపన్న పోరాట స్ఫూర్తితో ముందుకెళ్లాలి**

**నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**

**ఘనంగా సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు**



**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో,ఆగస్టు18(జనంసాక్షి):**
బహుజనుల ఆత్మ గౌరవానికి ప్రతీక అయిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సబ్బండ వర్గాల సమానత్వం, వారి సంక్షేమం కోసం ఎన లేని కృషి చేశారని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. సోమవారం నాగర్ కర్నూల్ పట్టణంలో వెనుకబడిన తరగతుల శాఖ అధ్వర్యంలో నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి సందర్భంగా సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి ఖాజా నాజిమ్ అలీ అప్సర్, కుల సంఘాల నాయకులు ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

### పోరాడిన ఘనుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ : అశోక్ గౌడ్

**మాగనూరు (జనం సాక్షి)**
నిజాం నిరంకుశ పాలనకు ఎదురొడ్డి పోరాడిన ఘనుడు సర్దార్ సర్వార్ పాపన్న గౌడ్ అని బిజెపి ఉమ్మడి మండల ప్రధాన కార్యదర్శి అశోక్ గౌడ్ అన్నారు. పాపన్న గౌడ్ 375 వ జయంతి పురస్కరించుకొని మండల కేంద్రంలో గౌడ సంఘం అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ నివాసంలో అయన చిత్రపటానికి పులమాల వేసి ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా అశోక్ గౌడ్ మాట్లాడారు. గౌడ సంఘం నాయకులు పోస్ట్ అశోక్ గౌడ్, రాఘవేందర్ గౌడ్, వెంకటేష్ గౌడ్, రవీందర్ గౌడ్, బాలు గౌడ్, ఆనంద్ గౌడ్, వినోద్ గౌడ్ ,సుధీర్ గౌడ్, సాయి గౌడ్ ,నవీన్ గౌడ్, సురేష్ గౌడ్ పాల్గొన్నారు.





### 375వ జయంతి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

**మహబూబ్ నగర్ బ్యూరో, ఆగస్టు 18 (జనం సాక్షి)**
మహబూబ్ నగర్ పద్మావతి కాలనీలో గ్రీన్ బెల్ట్ వద్ద వారి విగ్రహానికి పూలమానాలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అదేవిధంగా సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ ఒక కులానికి సంబంధం లేకుండా సంబంధ సవ్వండవర్గాలను కలుపుకొని గోల్కొండ ఖిల్లాను గుపెట్లోకి తీసుకున్నారు. బానిస సంకెళ్లను విముక్తి చేయడం జరిగిందని నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ రాజేశ్వర్గౌడ్, పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఆర్ శివరాజ్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, మాజీ మూఢ చైర్మన్ గంజి వెంకన్న, నాయకులు శ్రీకాంత్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, నందిపేట శ్రీనివాసులు, సాయిల్ యాదవ్, రమేష్ నాయక్, చిట్యాల సుధాకర్, పాల సతీష్, రమేష్ గౌడ్, ఓంకార్ గౌడ్, గణేష్, సత్యపాల్ సుభాష్ గౌడ్, చిన్న నరసింహులు, పల్లె రవి, నవీన్ రాజ్, నరేష్, ఎల్లయ్య మూడవత రమేష్ నాయక్, వెంకటయ్యశేఖర్, పడాల శేఖర్, శ్యామ్ శివ, లావణ్య గాయత్రి, చక్రవర్తి, శివ యాదవ్, అఖిల్, సాయిలు, అల్తాఫ్ మసూద్, ప్రమోద్ బాలు ముదిరాజ్, వెంకటేష్ నాయక్ తదితర నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### పాపన్నగౌడ్ పోరాట స్పూర్తితో ముందుకెళ్లాలి

**- అదనపు కలెక్టర్ గాంగ్వార్**



**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం కోసం):**
సర్దార్ సర్వా యి పాపన్న గౌడ్ కొనసా గించిన పోరాట స్ఫూర్తితో ముందు కెళ్లాలని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ పిలుపునిచ్చారు. సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడు కలను జిల్లా వెనుకబడిన తర గతుల సంక్షేమ శాఖ ఆధ్వ ర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ప్రజావాణి హాల్లో గల సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడారు. బీసీ వెల్ఫేర్ ఇంచార్జ్ అధికారి ఉమాపతి, డి. పి. ఆర్. ఓ. రషీద్, జడ్. పి. సి. ఈ. ఓ. శైలేష్, జిల్లా అధికారులు మరియు లక్ష్మణ్ గౌడ్ సెక్రెటరీ. శ్యాంసుందర్ గౌడ్ ఎక్స్ సెక్రెటరీ. ఎస్ వెంకటేష్ ఎక్స్ డైరెక్టర్. రవికుమార్ గౌడ్ భరత్ గౌడ్ ఆనంద్ గౌడ్ జి కృష్ణ గౌడ్ బాలచందర్ గౌడ్ రవి గౌడ్ జగదీష్ గౌడ్ ఆనంద్ గౌడ్ సాక్షి విలేఖరి ఆనంద్ గౌడ్ క్రాంతి గౌడ్ ఎస్ శ్రీనివాస్ గౌడ్ డి మోహన్,బి దామోదర్ గౌడ్ డి వెంకటేష్ బి బస్వరాజ్ గౌడ్ బాపనపల్లి నరసింహులు గౌడ్ లోకపల్లి మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



### అట్టహసంగా పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ

**పాపన్నపేట,ఆగస్టు 18 (జనంసాక్షి) :**
సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ వేడుక అట్టహసంగా జరిగింది. నార్సింగి గ్రామం లోని ఎల్లమ్మ ఆలయంలో ఏర్పాటు చేసిన విగ్రహన్ని మండల గౌడ సంఘం సభ్యులు ఆవిష్కరించారు. ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి సమాజానికి ఆయన చేసిన సేవలను వారు గుర్తు చేసుకున్నారు. విగ్రహ దాత పిరంగి లావణ్య నారాయణ గౌడ్‌ను సంఘం సభ్యులు ఘనంగా శాలువాతో సన్మానించారు.

### చేర్యాల గౌడ సంఘం ఆధ్వర్యంలో



**చేర్యాల (జనంసాక్షి) ఆగష్టు 18 :** చేర్యాల పట్టణ గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న జయంతి పురస్కరించుకొని పాపన్న చిత్రపటానికి చేర్యాల గౌడ సంఘం అధ్యక్షులు పచ్చిమడ్ల సిద్ధిరాములు గౌడ్ ఆధ్వ ర్యంలో పాత బస్టాండ్ ఆవరణలో పాపన్న చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. అనంతరం అంబటి అంజయ్య గౌడ్, పచ్చిమడ్ల వెంకటయ్య గౌడ్, గుడాల గణేష్ గౌడ్, పచ్చిమడ్ల రాములు గౌడ్, బుర గోని తిరుపతి గౌడ్ మాట్లాడారు. చేర్యాల పట్టణ గౌడ సంఘ నాయకులు అంబాల రాములు గౌడ్, గుడాల శ్రీనివాస్ గౌడ్, పచ్చిమడ్ల మహేందర్ గౌడ్, బొంగోని భాస్కర్ గౌడ్, బండి శ్రీనివాస్ గౌడ్, గుడాల నరసింహులు గౌడ్, పచ్చిమడ్ల బాచి గౌడు, బొంగోని రామచంద్రం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### వెల్దండ మండలంలో పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

**వెల్దండ ఆగస్టు 18 (జనంసాక్షి) :** వెల్దండ మండల కేంద్రంతోపాటు కోట్ర కుప్పగండ్ల కంటోనిపల్లి గ్రామంలో ఘనంగా ఎగురవేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 372వ జయంతి వేడుకలు గౌడ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వెల్దండ గౌడ్ సంఘం మండల అధ్యక్షులు మట్ట వెంకటేష్ గౌడ్ మట్ట ఆంజనేయులు గౌడ్ మట్ట నాగేష్ గౌడ్ నాగరాజ్ గౌడ్ నిరంజన్ గౌడ్ మట్ట మధుసూదన్ గౌడ్ విష్ణు గౌడ్ మట్ట శీను గౌడ్ మట్ట శ్రీశైలం గౌడ్ మట్ట ఎం ఎస్ గౌడు మట్ట రవి గౌడ్ మట్ట భరత్ గౌడ్ మట్ట మల్లేష్ గౌడ్ పాల్గొన్నారు.



# ఎండబెట్ల నుండి నాగర్ కర్నూల్ పట్టణానికి రాకపోకలు నిషేధం

## దుందుభి నది, కేసరి సముద్రం చెరువు అలుగును పరిశీలించిన కలెక్టర్ బాదావత్ సంతోష్





**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, ఆగస్టు 18(జనంసాక్షి):** నాగర్ కర్నూల్ పట్టణంలోని కేసరి సముద్రం చెరువును, సిర్సవాడ గ్రామ పరిధిలో ప్రవహిస్తున్న దుందుభి నది ప్రవాహాన్ని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో చెరువు తూము, అలుగు పరిశీలించిన కలెక్టర్ ముంపు ప్రాంతాల వద్ద 24/7 సెక్యూరిటీ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. ఎండబెట్ల గ్రామం నుండి నాగర్ కర్నూల్ పట్టణానికి రాకపోకలను పూర్తిగా నిషేధించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పోలీస్, రెవిన్యూ, మున్సిపల్ అధికారులు నిఘా ఉంచాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఇళ్లలోకి నీరు వస్తే సమాచారం అందించాలని అధికారులు, జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నెంబర్‌కు ఎటువంటి ఇబ్బందులు తలెత్తినా వెంటనే సమాచారం అందజేయాలని కలెక్టర్ కోరారు. మత్స్యకారులు చెరువులోకి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, నీటిమట్టాన్ని ప్రతిరోజూ పరిశీలించి నివేదిక ఇవ్వాలని నీటిపారుదల శాఖను కలెక్టర్ ఆదేశిం చారు. అనంతరం తాడూరు మండల పరిధిలోని సిర్సవాడ గ్రామ పరిధిలో ప్రవహిస్తున్న దుందుభి నది ప్రవాహాన్ని కలెక్టర్ పరిశీలించి అధికారులకు తమ సూచనలు జారీ చేశారు. సిర్సవాడ, మాదారం ఉధృతంగా ప్రవహిస్తున్న సందర్భంగా రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో కురుస్తున్న భారీ వానల నేపథ్యంలో ప్రాజెక్టులు చెరువులు నిండుకుండలా మారాయని ఉధృతంగా ప్రవహిస్తున్నందున ముంపు ప్రాంతాల ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ ప్రజలకు రాకపోకలు ఇబ్బంది కాకుండా చూస్తున్నామన్నారు. ప్రమాదకరంగా పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు దాటే ప్రయత్నం చేయవద్దని ప్రజలను అప్రమత్తం చేయాల ని తెలిపారు. రోడ్ల మీద నీరు పూర్తి స్థాయిలో తగ్గే వరకూ ప్రజలు బయటకు రాకూడదని, సహాయక చర్యల్లో ప్రజలు అధికారులకు సహకరించాలని కలెక్టర్ కోరారు. సంబంధిత శాఖల అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# చిలప్ చేడ్‌లో అడిషనల్ కలెక్టర్ నగేష్ పర్యటన



**చిలప్ చేడ్, ఆగస్టు 18 (జనంసాక్షి)త :** గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో మండలంలోని శ్రీ చాముండేశ్వరి మాత ఆలయం వద్ద ముంపుకు గురైన పాత బ్రిడ్జిని అడిషనల్ కలెక్టర్ నగేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రజలు అప్రమత్తంగా ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో మండలంలోని ఆయా గ్రామాల చెరువు కుంటలు నిండుకుండలా మారాయని దీనికి తోడు ఎగువన సింగూరు ప్రాజెక్టు పూర్తిగా నిండడంతో దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. మండలంలోని ప్రజలు చాలా జాగ్రత్తగా ఉండాలని మాజీర పరివాహక ప్రాంత గ్రామాల ప్రజలు ముఖ్యంగా గొర్ల కాపర్లు మంజీరా నది వైపు వెళ్లకుండా ఉండాలని అలాగే చెరువుకుంటల వైపు కూడా ఎవరు వెళ్లకుండా ఉండాలని అన్నారు. అధికారులు ప్రజలకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండి సమాచారాన్ని సేకరించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని స్థానిక తాసిల్దార్ ఎంపీడీవో అధికారులకు సూచించారు. చాముండేశ్వరి ఆలయం వద్ద ముంపుకు గురైన బ్రిడ్జి వైపు ఎవరు వెళ్లకుండా బార్కెట్లు ఏర్పాటు చేసుకొని నిగా ఉంచాలని స్థానిక ఎస్సై నర్సింలుకు సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సహదేవ్,ఎంపీడీవో ప్రశాంత్,ఎస్సై నర్సింలు, ఆర్ఐ సునీల్, ఇరిగేషన్ ఏఈ హరీష్ రెడ్డి, ఎంపీఓ తిరుపతి, ఏపీఎం శ్యామ్ కుమార్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద చెరువు తూము కృంగింది ప్రజలు అప్రమత్తం

### – తాసిల్దార్ సహదేవ్



**చిలప్ చేడ్, ఆగస్టు 18 (జనంసాక్షి) :** ఆదివారం నాడు రాత్రి కురిసిన భారీ వర్షానికి మండల పరిధిలోని గౌతపూర్ గ్రామానికి చెందిన పెద్ద చెరువు తూము పై భాగాన మట్టి కృంగిపోవడం జరిగింది గమనించిన గ్రామస్తులు తాజా మాజీ సర్పంచ్ స్వరూప విట్టల్ సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వడంతో సోమవారం నాడు స్థానిక తాసిల్దార్ సహదేవ్ సంబంధిత ఇరిగేషన్ ఏఈ హరీష్ రెడ్డితో కలిసి గౌతాపూర్ గ్రామంలోని కృంగిన పెద్ద చెరువు తూమును పరిశీలించి వెంటనే ఉన్నత అధికారులకు ప్రతిపాదనలు పంపి మరమ్మతులు చేపట్టి కృంగిన భాగంలో మరమ్మత్తులు చేపట్టడం జరుగుతుందని గ్రామ ప్రజలకు తెలియజేశారు. ప్రజలు ఇటువైపుగా ఎవరు వెళ్ళకూడదని తూము పైభాగాన ప్రమాదం పొంచి ఉండటంతో గొర్ల కాపరులు ప్రజలు ఎవరు ఇటువైపు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సహదేవ్, ఎంపీడీవో ప్రశాంత్, ఇరిగేషన్ ఏఈ హరీష్ రెడ్డి, ఎంపీఓ తిరుపతి, పంచాయతీ సెక్రెటరీ జితేందర్, తాజా మాజీ సర్పంచ్ స్వరూప విట్టల్, అంజిరెడ్డి,శంకరయ్య,భీమయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కర్ని వెళ్ళే దారిలో రాకపోకలను నిలిపివేయండి

మోకాళ్ళ లోతు వరకు ఉధృతంగా పారుతోందని, ఇలాంటి సమయంలో అటు వైపు ఉన్న గ్రామాల ప్రజలు ఇటు ( మక్తల్) వైపు రావడం ప్రమాదకరమని కలెక్టర్ తెలిపారు. కల్వర్టుకు రెండు వైపుల సిబ్బందిని ఉంచి ప్రజల రాకపోకలను నిలిపి వేయాలని ఎంపీడీఓ రమేష్‌ను ఆదేశించారు. విద్యార్థులు, వృద్ధులు వాగు దాటే ప్రయత్నం చేస్తుం టారని ఎట్టి పరిస్థితుల్లో అలా జరగడానికి వీల్లేదని ఆమె తేల్చి చెప్పారు. అవస రమైన ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని మక్తల్ తహసిల్దార్ సతీష్ కుమార్, ఎంపీడీవో రమేష్ లకు కలెక్టర్ సూచించారు. ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్ ఉన్నారు.

# ఆకునూరు ఎంపీపీఎస్ విద్యార్థులకు నగదు బహుమతులు అందజేత



**చేర్యాల ఆగష్టు 18 (జనంసాక్షి) :** ఆకునూర్ మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల ఎంపీపీఎస్‌లో ఉత్తీర్ణత సాధించిన 3,4,5వ తరగతి విద్యార్థులకు గ్రామ వాస్తవ్యులు ఎన్ఆర్ఐ సోమిరెడ్డి రామకృష్ణారెడ్డి వారసుల సహకారంతో సోమవారం స్థానిక పాఠశాల ప్రధానోపా ధ్యాయులు మేడిచెల్మి అయోధ్య చేతుల మీదుగా ప్రథమ, ద్వితీయ బహుమతి పొందిన విద్యార్థులకు నగదు అందజేశారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు అయోధ్య మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాల్లో అర్హత కలిగిన ఉపాధ్యాయులచే చక్కటి నాణ్యమైన విద్య బోధన జరుగుతుందని, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి గ్రామస్తులు విద్యార్థులు సహకరించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పరీక్షల్లో చదువులో మంచి ఫలితాలు వస్తున్నాయని అన్నారు. వీరిని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు పోటీపడి చదువుతున్నారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను ప్రోత్సహించడం సంతోషకర విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్యాంసుందర్ రెడ్డి, ప్రేమ్ కుమార్, సమ్మయ్య, రాజయ్య, రాధాబాయి, సరోజినీ దేవి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు అందె అశోక్, కోతి దాసు, సూర రాజు, సూర సంపత్, పులిగిల్ల సంపత్, కే.యాదగిరి, కోయినేని శ్రీనివాస్, తొట్టే రమేష్, ఉడుత విక్రమ్, తదితరులు పాల్గొన్నారు.

# 5న సెప్టెంబర్ నిమజ్జనం

**జడ్చర్ల, ఆగస్టు 18 (జనంసాక్షి):** జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలో ఈ సంవత్సరం వినాయక చవితిని ఆగస్టు 27న వినాయకుని ప్రతిష్టతో ప్రారంభమై తొమ్మిది రోజుల పాటు గణనాథులు పూజలు అందుకొని 10వ రోజు తేదీ: 5 సెప్టెంబర్ శుక్రవారం వినాయక నిమజ్జన కార్యక్రమం నిర్వహించాలని విశ్వహిందూ పరిషత్తు జడ్చర్ల శాఖ పేర్కొంది. సోమవారం జడ్చర్ల విశ్వహిందూ పరిషత్ శాఖ ఆధ్వర్యంలో విడుదల చేసిన పత్రికా ప్రకటనలో తెలుపుతూ ఆగస్టు 27 బుధవారం వినాయక చవితి ప్రారంభమై అక్కడి నుంచి తొమ్మిది రోజులు తేదీ 4 సెప్టెంబర్ వరకుపట్టణ ప్రజలు భక్తిశ్రద్ధలతో తొమ్మిది రోజులపాటు నవరాత్రులు జరుపుకొని, 5 సెప్టెంబర్ 5న విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో జరిగే నిమజ్జన కార్యక్రమంలో గణనాథులను నిమజ్జనం చేయాలని కోరారు.

# కూలిపోయిన మట్టి ఇల్లును పరిశీలించిన జులకల్ కార్యదర్శి



**మానవపాడు, ఆగస్టు 18 (జనం సాక్షి)** అలంపూర్ నియోజకవర్గ పరిధిలోని..వడ్డేపల్లి మండలం జులకల్ గ్రామానికి చెందిన బోయకొండలమ్మ మట్టి ఇల్లు గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా పూర్తిగా దెబ్బతింది. ఇంటి పైకప్పు గోడలు కూలిపోయి, వర్షపు నీరు ఇంట్లోకి చేరడంతో ఆ కుటుంబం తీవ్ర ఇబ్బందులు పడుతు ంది. ఎప్పుడు ఇల్లు కులుతోందోనని భయంతో కాలం గడుపుతున్నామని వారు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న గ్రామపంచాయతీ కార్యదర్శి సత్య, సోమవారం కూలిపోయిన ఇంటిని సందర్శించినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వర్షాలు కురుస్తున్న సమయంలో పాత ఇండ్లలో ఉన్నవారు సురక్షితమైన ప్రాంతంలో నివసించాలని తెలిపారు. ప్రస్తుత నివాస గృహాలలో పాత మిద్దెలు కూలడానికి సిద్ధంగా ఉన్న కుటుంబ సభ్యులు ముందస్తుగా తమ దృష్టికి తీసుకురావాలని పంచాయతీ సెక్రటరీ కోరారు.




## ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

- అదనపు కలెక్టర్ గాంగ్వార్

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):** ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ త్వరితగతిన పరిష్కరించాలని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ప్రజావాణి సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 15 దరఖాస్తులు ఫిర్యాదులు అందాయి. జిల్లా లోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవిన్యూ ఎస్ శ్రీనును విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సమస్యలను పరిష్కరించా లని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ అర్జీదారులకు సమాచారం తెలియజేయాలని సూచిం చారు. జిల్లా అధికారులు ప్రజావాణికి అందరు హాజరకావాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కంట్రోల్ రూమ్ గదికి ఫర్నిచర్ వితరణ

**ఉర్కొండ ఆగస్టు 18, (జనం సాక్షి)** మండల పరిధిలోని ఊరుకొండపేట పేరుగాంచిన శ్రీశ్రీశ్రీ పబ్బతి ఆంజనేయస్వామి దేవాలయం వద్ద భద్రత కొరకై నూతనంగా ఏర్పాటు చేసిన పోలీస్ కంట్రోల్ రూమ్ గదికి ( పోలీస్ అవుట్ పోస్ట్ ) కల్వకుర్తి సీఐ నాగార్జున సూచనల మేరకు, స్థానిక ఎస్సై కృష్ణదేవ సలహాలతో గ్రామ కాంగ్రెస్



నాయకుల ఆధ్వర్యంలో దేవాలయం వద్ద పోలీస్ కంట్రోల్ రూమ్ కి సుమారుగా 15,000 వేల రూపాయలతో గ్రామానికి చెందిన లింగం కృష్ణయ్య ఫర్నిచర్ ను పోలీస్ సిబ్బందికి విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ నాయకులు గ్రామ అభివృద్ధికి దేవాలయ అభివృద్ధికి సహకారం అందిస్తున్న దాతలకు ప్రత్యేకంగా ధన్యవాదలు తెలియజేశారు.

# ఘనంగా కొత్తకోట దయాకర్ రెడ్డి 72వ జయంతి





**మక్తల్, ఆగస్టు 18 (జనంసాక్షి)** మక్తల్ మున్సిపాలిటీలో మాజీ ఎమ్మెల్యే కొత్తకోట దయాకర్ రెడ్డి 72వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులు కొత్తకోట సిద్ధార్థ రెడ్డి అభిమానులు కార్యకర్తలు శ్రేయోభిలాషులు నాయకులు పడమటి అంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కొత్తకోట దయాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సిద్ధార్థ రెడ్డి వారి తండ్రి జ్ఞాపకార్థం గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయుల బృందం విద్యార్థుల కోరిక మేరకు పాఠశాలకు 30 ఫ్యాన్లు, 30 ట్యూబ్ లైట్స్ ఇచ్చారు. అనంతరం ఆంజనేయ స్వామి దేవాలయం ప్రాంగణంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమమును కొత్తకోట దయాకర్ రెడ్డి అభిమానులు కార్యకర్తలు నాయకులు నిర్వహించి నారు. ఈ కార్యక్రమంలో మధుసూదన్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, రవీందర్ వాడ్వట్, బలరాం రెడ్డి, సిద్ధార్థ రెడ్డి, రాకేష్, శ్రీనివాస్ రెడ్డి, కురుమయ్య గౌడ్, చెన్నయ్య గౌడ్, ఆంజనేయులు గౌడ్, మోహన్ రెడ్డి, గుర్లపల్లి శేఖర్ రెడ్డి, ఎల్ల గౌడ్, నరసింహా రెడ్డి, గుండప్ప, నరేందర్ రెడ్డి సంగంబండ, లక్ష్మీనారాయణ గౌడ్, సద్దాం హుస్సేన్, బాల్ రెడ్డి జక్లేర్, బాల్ రెడ్డి మక్తల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**నర్వలో మాజీ ఎమ్మెల్యే జయంతి వేడుకలు**

**నర్వ ఆగస్టు 18 (జనంసాక్షి):** నర్వ మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు మాజీ ఎమ్మెల్యే దయాకర్ రెడ్డి జయంతిని సోమవారం నర్వలో అభిమానుల, నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహం ముందు దయాకర్‌రెడ్డి చిత్రపటానికి వీరభిమాని జగన్మోహన్ రెడ్డి, తదితరులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ ఈప్రాంత అభివృద్ధితో పాటు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం మాజీ ఎమ్మెల్యే దయాకర్‌రెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో దయాకర్‌రెడ్డి అభిమానులు శ్రీనివాస్ రావు,ఖజా,వెంకట్ రాంరెడ్డి, ఆంజనేయులు, నర్సింహ,మల్లేష్ యాదవ్, రాజు,గుడిసె వెంకటయ్య, అయ్యన్న, లక్కర్ దొడ్డి వెంకటయ్య వెంకప్ప,నర్సింహారెడ్డి, శ్రీను పాల్గొన్నారు.



- పనుల బాధ్యత మీది.. నిధుల బాధ్యత నాది
- ఎన్ని పనులైనా ప్రతిపాదించండి.. వాటికి నిధులు నేను తీసుకొస్తా
- చెరువు కట్టల పటిష్టతపై తక్షణం సర్వే చేయండి
- పంటల నష్టం పై సమగ్ర సమాచారం ఇవ్వండి
- ఒక్క విద్యుత్ ప్రమాదం కూడా జరగకుండా చూడండి
- జడ్చర్ల పట్టణ రోడ్లపై వర్షపు నీళ్లు నిలువకుండా చేయండి..
- మరో ఇరవై ఏళ్లపాటు ఇబ్బంది లేకుండా ప్రణాళికలు చేయండి..
- అధికారులకు ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ఆదేశం

# ప్రభుత్వ అధికారులు అప్రమత్తంగా ఉండాలి



**జడ్చర్ల, ఆగస్టు 18 (జనంసాక్షి):** మరో వారం రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున నియోజకవర్గంలోని అన్ని శాఖల ప్రభుత్వ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, చెరువుల కట్టలు బలహీనపడి తెగిపోయే ప్రమాదం ఉన్న ప్రాంతాలను గుర్తించి నీటి పారుదల శాఖ అధికారులు వెంటనే తన దృష్టికి తీసుకురావాలని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి కోరారు. భారీ వర్షాల కారణంగా ఎక్కడ విద్యుత్ ప్రమాదాలు జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. జడ్చర్ల పట్టణంలో వర్షపు నీరు రోడ్లపై నిలిచిపోకుండా మరో 20 ఏళ్ల వరకూ సరిపోయే ప్రణాళికలు రూపొందించాలని మున్సిపల్ అధికారులను కోరారు. వర్షాల కారణంగా దెబ్బతిన్న పంటల వివరాలను తనకు తక్షణం తెలియజేయాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. నియోజకవర్గ వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సోమవారం క్యాంపు కార్యాలయంలో ఇరిగేషన్, విద్యుత్, వ్యవసాయ, రెవెన్యూ, మున్సిపల్, ప్రజారోగ్య శాఖల అధికారులతో అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేసి పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం కురిసిన వర్షాల కారణంగా నియోజకవర్గంలోని అన్ని చెరువులు నిండి అలుగులు పారుతు న్నాయని, అయితే ఈ వర్షాలు మరి కొన్ని రోజులు కొనసాగితే బలహీనమైన చెరువు కట్టలు తెగిపోయి నీరు వృధాగా వెళ్లిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేసారు. అందుకే ఇరిగేషన్ శాఖ అధికారులు వెంటనే అన్ని చెరువు కట్టల పటిష్టతను సర్వే చేసి ఎక్కడైనా చెరువు కట్టలు తెగిపోయే ప్రమాదం ఉంటే తన దృష్టికి తీసుకురావాలని కోరారు. నియోజకవర్గవ్యాప్తంగా ఉన్న అధికారులందరూ ఒక వాట్సాప్ గ్రూప్ ను ఏర్పాటు చేసి అందులో తనను కూడా చేర్చాలని, భారీ వర్షాల నేపథ్యంలో వారికి ఏ సమస్యలు ఉన్నా ఈ గ్రూపు ద్వారా తన దృష్టికి తీసుకొస్తే వాటిని పరిష్కరించడానికి తాను వెంటనే చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. జడ్చర్ల పట్టణ పరిధిలో ఉన్న నల్లచెరువు, నల్లకుంట, ఊరచెరువు తదితర చెరువులకు నీళ్లు ప్రవహించే ఛానల్స్ ను పునరుద్ధరించడానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఫీడర్ ఛానల్స్ ఆక్రమణలకు గురైన చోట వాటిని వెడల్పు చేయడానికి అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని, చెరువుల్లోకి నీళ్లు సాఫీగా వెళ్లిపోయేలా చూడాలన్నారు. పట్టణంలో రహదారులపై నీరు నిల్వకుండా ఉండటానికి 20 ఏళ్లకు సరిపోయేలా పనులను ప్రతిపాదించాలని సూచించారు. పనులను మీరు ప్రతిపాదిస్తే అవసరమైన నిధులను తాను తీసుకొస్తానని ఆయన అధికారులకు హామీ ఇచ్చారు. చెరువుల ఎఫ్టీఎల్ బఫర్ జోన్ల పరిధిలో ఎక్కడైనా ఎవరైనా ప్లాటింగ్ చేస్తే నిర్మొహ మాటంగా వాటిని తొలగించాలని ఆదేశించారు. పట్టణాల పరిధిలోనే ఇలాంటివి జరుగుతున్నాయని అధికారులు చెప్పగా ఎక్కడైనా సరే అలాంటి ఆక్రమణలను తొలగించాల్సిందేనని, ఎవరు చేసినా అలాంటి పనులకు తాను ఎన్నడూ మద్దతు ఇవ్వనని స్పష్టం చేశారు.

నియోజకవర్గంలో విద్యుత్ ప్రమాదాల కారణంగా ఎవరూ బలి కాకుండా చూడాలని, ఒక్క విద్యుత్ ప్రమాదం కూడా జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆ శాఖ అధికారులను ఆదేశిం చారు. నియోజ కవర్గంలో విద్యుత్ ప్రమాదాలు జరగకుం డా చూడటం కోసం రూ.11 కోట్లతో సేఫ్టీ బడ్జెట్‌ను ప్రభుత్వానికి పంపామని, ఆ నిధులు త్వరగా వచ్చేలా చూడాలని అధికారులు కోరగా, ఈ విషయం గురించి తక్షణ చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ సీఎండీని ఫోన్‌లో కోరగా ఆయన సానుకూల ంగా స్పందించారు. కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఆదేశాలతో కాలనీకి ప్రత్యామ్నాయ రోడ్డు సౌకర్యం

## ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన కాలనీ వాసులు




**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):** గత వారం రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు పేట కొండారెడ్డి పల్లి చెరువు అలుగు పారడంతో చెరువు క్రింద ఉన్న కాల్వలు నిండుగా పారుతుండడంతో పట్టణంలోని 9 వార్డ్ పరిధిలోని లోతట్టు ప్రాంతమైన ప్రతిభ కాలేజీ బ్యాక్ సైడ్ కాలనీలో ఉన్న రహదారి మూసుకొని పోయి బ్రిడ్జిపై నుండి వర్షం నీరు ప్రమాదకరంగా పారడంతో కాలనీ వాసులకు నిన్నటి నుండి రాకపోకలు నిలిచి పోయాయి. ఈ విషయం కాలనీ వాసులు ఫోన్ ద్వారా నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్. చిట్టెం. పర్ణిక రెడ్డి దృష్టికి తీసుకెళ్ళడంతో వారి సూచన మేరకు సోమవారం ఉదయం హుటాహుటిన జిల్లా నీటి పారుదల శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్యే వ్యక్తిగత పిఏ చిట్టెం మాధవరెడ్డి లతోపాటు పట్టణ అధ్యక్షులు ఎండి. సలీం, సీనియర్ నాయకులు గందె చంద్రకాంత్, వెంకు గౌడ్ మున్సిపల్ అధికారులు మేనేజర్ ఎండి అజీమ్,శనిటరీ ఇన్స్పెక్టర్ చెన్న కేశవులు తదితరులు కలిసి కాలనీలో పర్యటించారు. లోతట్టు ప్రాంతాన్ని పరిశీలించారు.కాలనీ వాసుల ఇబ్బందులను అడిగి తెలుసు కున్నారు. కాలనీ వాసులకు రాకపోకలు కొనసాగించడానికి ప్రత్యాయంగా ఎస్సీ కాలనీ ద్వారా రోడ్డు యుద్ధప్రతిపదికన జెసిబితో చదును చేసి మట్టి వేయించి రోడ్డు పనులను చేపట్టారు. వర్షాల వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా అన్ని ఏర్పాటు చేస్తామని మున్సిపల్ అధికారులు తెలిపారు. బ్రిడ్జి పైనుండి నీరు పారడంతో ప్రజలు అటువైపు వెళ్లకుండా బ్యారికేడ్లు ఏర్పాటు చేశారు. నారాయణపేట మున్సిపాలిటీకి వచ్చిన రూ.15 కోట్ల టియుఎఫ్ఐడిసి నిధులతో బ్రిడ్జి నిర్మాణం కోసం ప్రతిపదనలు సిద్ధం చేయాలని ఎమ్మెల్యే ఫోన్ ద్వారా అధికారులకు ఆదేశించారు. ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరం అయితే తప్ప ఎక్కువగా బయట తిరోగొద్దని ప్రజలకు ఎమ్మెల్యే సూచించారు.



## పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలి

**గద్వాల నడిగడ్డ,ఆగస్టు 18(జనం సాక్షి) :** 104 ఉద్యోగులకు పెండింగ్లో ఉన్న నాలుగు నెలల వేతనాలు వెంటనే విడుదల చేసి, కంటిన్యూషన్ ఆర్డర్ జారీ చేయాలని 104 ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు బీచుపల్లి డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని డిఎంహెచ్ఓ కార్యాలయంలో డిఎంహెచ్ఓ డాక్టర్ సిద్ధప్పకి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాము గత 17 సంవత్సరాలుగా 104 ఎఫ్డిహెచ్ఎస్‌లో విధులు నిర్వహిస్తున్నా మని, ప్రభుత్వం ఎఫ్‌డిహెచ్ఎస్ వాహనాల సేవలను రద్దుచేసి అందరినీ 2022 జనవరి నుండి ఆరోగ్యశాఖలోని వివిధ భాగాలకు నియమించారని అన్నారు. 104లో మమ్మల్ని నియమించినప్పటి నుండి తమకు జీతాలు సక్రమంగా రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జీతాలు సక్రమంగా ఇవ్వకపోవడంతో పాటు కంటిన్యూషన్ ఆర్డర్ అందరికీ ఇవ్వకుండా,381 మంది ఉద్యోగులకు కంటిన్యూషన్ ఆర్డర్‌ను పెండింగ్‌లో ఉంచడంతో వారి పరిస్థితి దయనీయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం మమ్మల్ని 300 ఓపిఎస్‌లోకి తీసుకుంటామని హామీ ఇచ్చిందని, కానీ 2851/ డి /2024 ఆర్డర్ ద్వారాలో మమ్మల్ని ఔట్సోర్సింగ్ ఉద్యోగాలుగా పేర్కొంటూ జీవోలు జారీ చేయడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. గత 17 సంవత్సరాలుగా గ్రామీణ పేద ప్రజలకు నిరంతరం వైద్య సేవలు అందిస్తున్నామని, కరోనా వంటి ఆపద సమయంలో సైతం ప్రజలకు సేవలు అందించి,తమ ఉద్యోగులు ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారని అన్నారు. కావున పెండింగ్లో ఉన్న 104 ఉద్యోగుల నాలుగు నెలల వేతనాలు వెంటనే విడుదల చేయడంతో పాటు, అందరికీ కంటిన్యూషన్ ఆర్డర్‌ను జారీ చేయాలని, కౌన్సెలింగ్ ద్వారా సీనియార్టీ ప్రకారం నియామ కాలు చేసి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మణికంఠ ఎం.చందు,శేఖర్, రాఘవేంద్ర,చాంద్ భాషా, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

అలుగు పారిన అపిరెడ్డిపల్లి చెరువు...

## రైతుల ఆనందం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):** నారాయణపేట మండలం అపిరెడ్డిపల్లి గ్రామ చెరువు కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు సోమవారం అలుగు పారింది. చెరువు అలుగు పారడంతో గ్రామ రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. చెరువు అలుగు పారడంతో భూగర్భ జలాలు పెరిగి రెండు పంటలకు సాగునీరు అందుతుందని హర్షం వెలిబుచ్చారు.

## ఘనంగా లక్ష్మీనరసింహస్వామికి అభిషేకం



**కొల్చారం, ఆగస్టు 18 (జనంసాక్షి) :** ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈసారి అప్పాజీపల్లిలో శ్రావణమాసం శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారికి అభిషేకం అలంకరణ పూజ, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయిని సునీతా వెంకట్ గౌడ్ మాజీ సర్పంచ్, కన్నిబోయిన ధనరాజ్ ముదిరాజ్ సంఘము అధ్యక్షులు సదాల తిరుపతి, తిమ్మాకాపల్లి గోపాల్, నర్సింలు, పితిరి రవి, శ్రీహరి, చింతల కిషన్, భాగయ్య, వేణు. శరత్, కొరంపల్లి వెంకటేశం, రాజు, అనిల్, చింతల కృష్ణా, మహేష్, బిక్షపతి, యువకులు పెద్దలు, మహిళలు గ్రామస్థులు అందరూ పాల్గొని విజయవంతం చేశారు.

## గణేష్ మండపాల ఏర్పాటుకు ముందస్తు సమాచారం తప్పనిసరి

- హద్నూనూర్ ఎస్సై డి.సుజిత్



**న్యాల్ కల్, ఆగస్టు 18 (జనం సాక్షి) :** మండలంలో గణేష్ ఉత్సవాలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జరుపుకోవాలని, ఉత్సవ నిర్వాహకులు తప్పనిసరిగా ముందస్తు సమాచారం ఇవ్వాలని హద్నూనూర్ ఎస్సై సుజిత్ అన్నారు. గణేష్ ఉత్సవాల నిర్వహణపై ఆదివారం ఎస్సై ఓ ప్రకటన విడుదల చేశారు. మండలంలో చిన్న, పెద్ద తేడా లేకుండా నిర్వాహకులు గణేష్ మండపాల వివరాలను ముందస్తుగా పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. సమాచారం ఇచ్చి సహకరించిన మండపాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తుగా పోలీస్ భద్రతను ఏర్పాటు చేయనున్నట్లు ఎస్సై తెలిపారు. అందుకు గణేష్ ఉత్సవ నిర్వాహకులు సహకరించాలని ఎస్సై కోరారు.

## రుద్రారం పాఠశాలకు వాటర్ ప్యూరిఫైయర్ బహూకరణ




**చిన్నశంకరంపేట ఆగస్ట్ 18 (జనం సాక్షి)** చిన్నశంకరంపేట మండలంలోని ప్రాథమిక పాఠశాల రుద్రారంలో చదువుచున్న విద్యార్థిని విద్యార్థులకు మంచి చదువుతోపాటు మంచి ఆరోగ్యంగా ఉండాలంటే మంచి నీరు కూడా చాలా అవసరమని గ్రహించి వాటర్ ప్యూరిఫైయర్‌ను శ్రీ క్యాసారం బాలరాజ్, శ్రీ ఆకుల నవీన్ కుమార్,రుద్రారం పాఠశాలకు బహూకరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. సత్యనారాయణ మాట్లాడుతూ, పాఠశాల అభివృద్ధికి యువకుల కృషి అభినందనీయమన్నారు.

## ఘనంగా నీలకంఠ స్వామి పల్లకి సేవ



**మద్దూరు ఆగస్టు 18 (జనంసాక్షి)** మద్దూరు మండల కేంద్రంలో జాంగ్ర సమాజం ఆధ్వర్యంలో నీలకంఠ స్వామి పల్లకి సేవ ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం శ్రావణమాసంలో వచ్చే నాలుగో సోమవారం సందర్భంగా శ్రీ నీలకంఠ స్వామి గుడి దగ్గర స్వామి వారి అభిషేకం, అర్చన, పూజలు నిర్వహించారు. అనంతరం మద్దూరు పురవీధుల గుండా పల్లకి సేవ, కలశ ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుల పెద్దలు, యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## భారీ వర్షంతో అలుగు పారుతున్న చెరువులు

**చిలప్ చేడ్, ఆగస్టు 18 (జనంసాక్షి) :** గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు చిలప్ చేడ్ మండలంలోని పలు గ్రామాల చెరువు కుంటలు నిండుకుండలా మారి అలుగు పారుతున్నవి మండల కేంద్రమైన చిలప్ చేడ్ తో పాటు మండలంలోని గంగారం, అజ్జమర్రి, బండపోతుగల్, ఫైజాబాద్, చిలప్ చేడ్, చండూర్, చిట్కుల్, గ్రామాలు మంజీర పరివాహక ప్రాంతాలు కావడంతో పలు గ్రామాలు గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షానికి జలకలతో నిండు కుండలా మారి చెరువు కుంటలు అలుగు పారుతున్నవి ఆయా గ్రామాల ప్రజలు భారీ వర్షాలతో పంటలు నీట మునిగాయని ప్రభుత్వ అధికారులు త్వరగా స్పందించి నష్టపరిహారం చెల్లించే విధంగా కృషి చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



## పల్లె దవాఖానాకు డాక్టర్‌ను నియమించండి

### కౌన్సిలర్ బుక్క మహేష్





**జడ్చర్ల, ఆగస్టు 18 (జనంసాక్షి):** జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని కావేరమ్మపేట 2వ వార్డులో ఉన్న పల్లె దవాఖాన ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లో డాక్టర్‌ను నియమించి పేద ప్రజలకు వైద్యాన్ని అందించాలని జిల్లా, మండల వైద్యాధికారులను 2వ వార్డు కౌన్సిలర్ బుక్క మహేష్ కోరారు. సోమవారం బుక్క మహేష్ మీడియాకు తెలుపుతూ కావేరమ్మపేట 2వ వార్డులో ఉన్న ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ పల్లె దవాఖానకు వచ్చిన రోగులకు వైద్య సేవలు అందించేందుకు డాక్టర్ లేకపోవడం, సిబ్బంది ఉన్న సరైన మందులు కూడా లేవని, దాంతో వైద్యానికి వచ్చిన రోగులకు వైద్య సిబ్బంది సరైన మందులు ఇవ్వక పోవడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పల్లె దవాఖానలో సరైన మందులు, డాక్టర్ లేక పేద, మధ్యతరగతి ప్రజలు వైద్యం అందక ప్రైవేటు ఆస్పత్రులను ఆశ్రయిస్తున్నారని, కావేరమ్మ పేటలో 3వేలకు పైగా జనాభా ఉన్నారని, అందులో ముఖ్యంగా పేద, మధ్య తరగతి ప్రజలు జీవిస్తున్నారని, ప్రస్తుతం వర్షాకాలం ఉన్నందున ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారని, వారి ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని వైద్య శాఖ అధికారులు స్పందించి పల్లె దావఖాన వైద్యున్ని నియమించి, సరైన మందుల్ని ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించాలని, పలుమార్లు డి.ఎం.హెచ్.ఓ కు మొరపెట్టుకున్న స్పందన లేదని ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పల్లె దావఖానలో వైద్య సేవలు అందించాలని కోరారు.



## ప్రజావాణి ఫిర్యాదులు వెంటనే పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య**

**సంగారెడ్డి, ఆగస్టు 18 (జనం సాక్షి)**

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ పి ప్రావీణ్య, అధికారులకు సూచించారు. సమీ కృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 28 ఫిర్యాదులు అందాయి. జిల్లా లోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్‌తో పాటు, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతిలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఆధార్ కార్డు సమస్య తీర్చాలి



**చేర్యాల ఆగష్టు 18 (జనంసాక్షి) :**
సిద్దిపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో చేర్యాల మండలం లోని కొన్ని గ్రామాలతో పాటు దూల్మిట్ట మండలంలోని రెడ్యానాయక్ తండా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఆధార్ కార్డు తప్పిదాలు సరికవడం కాకపోవడంతో లబ్ధిదారుల తరఫున సోమవారం యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అందె నానిబాబు సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన కలెక్టర్ వెంటనే హౌసింగ్ పీడీ కి సిఫారసు చేశారు. కార్యక్రమంలో దూలిమిట్ట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ధారావత్ సుమన్ నాయక్, చేర్యాల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## కపిలవాయి లింగమూర్తి సాహిత్య వ్యాసాలు ఆవిష్కరణ

**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, ఆగస్టు 18(జనంసాక్షి):**
నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని కపిలవాయి లింగమూర్తి ప్రాంగణంలో నెలపొడుపు సాహిత్య సాంస్కృతిక వేదిక కపిలవాయి సాహిత్య కళాపీఠం సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం సాహిత్య వ్యాసాల చరిత్ర పుస్తకాలను ఆవిష్కరించారు.కపిలవాయి సాహిత్యం చరిత్ర వ్యాసాలు సిరిస్ తొమ్మిది సంపుటాలుగా వస్తున్నాయని మొదటి గ్రంథం ఇక్కడ ఆవిష్కరణ కావడం సంతోషమని కళాపీఠం అధ్యక్షులు కపిలవాయి అశోక్ బాబు అన్నారు.ఈ గ్రంథ చరిత్రలకు ఆర్థిక సహాయం చేసిన ఆకుతోట సాయిబాబ,గందం శంకర్ సోమిశెట్టి సాయిలను శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో నెలపొడుపు సాహితీ వేదిక అద్యక్షుడు వనపట్ల సుబ్బయ్య,గౌరవ అద్యక్షులు కందికొండ మోహన్,ప్రధాన కార్యదర్శి వహీద్ ఖాన్, ఎదిరేపల్లి కాశన్న, కల్వకోలు మద్దిలేటి, దేవరపాగ ప్రభాకర్ ,కూన సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



## యూరియా ఎరువులు జిల్లా సరిహద్దులు దాటకూడదు

**వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు**







**మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్టు 18 (జనం సాక్షి) :**
పరిశ్రమలకు యూరియా డైవర్ట్ కాకుండా పటిష్ట చర్యలు యూరియా, ఎరువుల లభ్యత పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి తుమ్మల వానాకాలం పంట సాగుకు అవసరమైన యూరియా రైతులకు చేరేలా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. సోమవారం హైదరాబాద్ సచివాలయం నుంచి ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి కే.రామకృష్ణా రావు, వ్యవసాయ కార్యదర్శి రఘునందన్ రావు లతో కలిసి యూరియా, ఎరువుల లభ్యతపై అన్ని జిల్లా ల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి లిజిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, ఎస్.పి.డి.జానకి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ మండల స్థాయిలో స్టాక్ వివరాలు మానిటరింగ్ చేయాలని, ఎక్కడ అవసరం ఉంటే అక్కడికి యూరియా తరలించాలని అన్నారు. ప్రస్తుతం ప్రైవేటు డీలర్ల వద్ద 35 వేల మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ అందుబాటులో ఉందని, అది సక్రమంగా విక్రయం జరగాలని అన్నారు.

సీఎస్ కె.రామకృష్ణారావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఒక వైపు విస్తారంగా వర్షాలు కురుస్తున్నప్పటికీ యూరియా కొరత కొంత ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు. వ్యవసాయ అధికారులతో పాటు జిల్లాలో ఇతర ముఖ్యమైన అధికారులతో టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేసి ప్రైవేట్ ఎరువుల డీలర్ల షాపు లను ఆకస్మిక తనిఖీ చేయాలని అన్నారు. యూరియా అవసరం ఉన్న పరిశ్రమలు జిల్లాలో ఉంటే వాటిని ఆకస్మిక తనిఖీ చేయాలని, వ్యవసాయ సంబంధిత ఎరువులను పరిశ్రమల కోసం వినియోగిస్తున్నట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని సిఎస్ ఆదేశించారు. జూన్, జూలై నెలల్లో అధికంగా యూరియా కొనుగోలు చేసిన బయ్యర్స్, రెగ్యులర్ గా కొనుగోలు చేసే బయ్యర్స్ వివరాలను ట్రాక్ చేయాలని, వీరు ఎక్కడైనా యూరియా డైవర్ట్ చేస్తున్నారా పరిశీలించాలని అన్నారు. జిల్లాలలో అవకాశం ఉన్న చోట ప్రత్యామ్నాయంగా డ్రోన్ ద్వారా నానో యూరియా, డిఏపి కాంప్లెక్స్ ప్రోత్సహించాలని సి.ఎస్ తెలిపారు. ఎరువులు, యూరియా లభ్యత, సరఫరా పై రైతులకు స్పష్టమైన సమాచారం అందించాలని అన్నారు. జిల్లాలో యూరియా కోసం అనవసరంగా రైతులు లైన్ లో నిలబడకుండా ఎప్పుడు సరఫరా చేస్తామనే అంశం స్పష్టంగా తెలియజేయాలని అన్నారు. ఆదిలాబాద్, సూర్యాపేట, నిజామాబాద్, నారాయణ పేట వంటి సరిహద్దు జిల్లాలో ఇతర రాష్ట్రాల రైతులకు యూరియా అమ్మకుండా చూడాలని, మన స్టాక్ బ్లాక్ మార్కెట్ కాకుండా బోర్డర్ చెక్ పోస్ట్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వెంకటేష్, జిల్లా సహకార అధికారి శంకరాచారి, పరిశ్రమల శాఖ జి . ఎం.ప్రతాప్ రెడ్డి,మార్కెటింగ్ అధికారిని బాలమణి,సహకార ఆడిట్ అధికారి టైటస్ పాల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

**సంగారెడ్డి ప్రతినిధి, ఆగస్టు 18 (జనం సాక్షి)**
జిల్లాలో ఎక్కడ కూడా ఎరువుల కొరత తలెత్త కుండా రైతుల అవసరాలకు సరిపడా నిల్వలను అందుబాటులో ఉంచడం జరిగిందని కలెక్టర్ పి. ప్రావీణ్య స్పష్టం చేశారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావులు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ ముగిసిన అనంతరం జిల్లా ఎస్పి పారితోష్ పంకజ్ తో కలిసి కలెక్టర్ అధికారులతో సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి శివ ప్రసాద్, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ తుల్జా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

### యూరియా,ఎరువులకు ఎలాంటి లోటు లేదు అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య




**వనపర్తి బ్యూరో ఆగస్టు 18 జనంసాక్షి**
వనపర్తి జిల్లాలో యూరియాకు గాని ఇతర ఎరువులకు గాని ఎలాంటి లోటు లేదని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య అన్నారు. సోమవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు తో కలిసి ఆయా జిల్లాల్లో పంటల సాగు, యూరియా లభ్యత పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య, వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రఘునందన్ రావు, జిల్లా వ్యవసాయ అధికారి ఆంజనేయులు గౌడ్, ఎ.డి. ఎ లు, మార్కెటి శాఖ అధికారి, కోఆపరేటివ్ అధికారి తదితరులు పాల్గొన్నారు.

## గద్వాల ఇన్చార్జ్ సరిత కీలకపాత్ర

**అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ గద్వాలకు తీసుకురావడంలో**



**గద్వాల నడిగడ్డ, ఆగస్టు 18(జనం సాక్షి)**
గతంలోనే గద్వాల కాంగ్రెస్ ఇన్చార్జ్ బీసీనేత సరిత 2024 జూన్ 20న పారిశ్రామిక శిక్షణ సంస్థలు అనగా ఐటిఐ 65 సంస్థలను టాటా కన్సల్టెన్సీ సహకారంతో అడ్వాన్స్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్‌లో ఏర్పాటు చేయాలని పార్లమెంటు సభ్యులు డా.మల్లు రవికి విన్నవించుకున్నారు. ఆమె వినతి పత్రంకు స్పందించి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ గద్వాల్‌కి మంజూరు చేయించారు.

ఈ నేపథ్యంలో 2025 ఆగస్టు 15 గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక సలహాదారులు ప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డి శెట్టి ఆత్మకూరు సమీపంలో ఉన్న అడ్వాన్స్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్‌ను పరిశీలించారని పత్రికలలో రావడం చాలా ఆశ్చర్యకరంగా ఉందనీ, ఈ ట్రైనింగ్ సెంటర్ పరిశీలించడానికి వారు మాత్రమే వెళ్లారు. అది రావడానికి కృషి చేసిన గద్వాల కాంగ్రెస్ ఇంచార్జ్ బి.సి.నేత సరితని తీసుకెళ్లలేదు కనీసం రమ్మని కూడా ఆహ్వానించలేదనీ ప్రజలు ఈ విషయాన్ని చర్చించి విస్మయం వ్యక్తం చేస్తున్నారనీ , శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి వారు ఎమ్మెల్యే పదవిలో ఉంటూ చేసిన అభివృద్ధి కార్యక్రమాల గురించి శ్వేత పత్రం విడుదల చేయాలని దాని ద్వారా ప్రజలు వారు ఎన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేశారో తెలుస్తుందని వారిని పత్రిక ముఖంగా కోరుతున్నామని, గతంలో అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ కొరకు ఎంపీ డాక్టర్ మల్లురవికి ఎన్నో వినతి పత్రాలు ఇచ్చి అది సాధించుకోవడంలో కీలకపాత్ర వహించిన బీసీ నేత సరిత చేసిన పనిని తాము చేసుకున్నామని చెప్పుకోవడానికి చేస్తున్న ప్రయత్నాన్ని ప్రజలు గమనిస్తున్నారని ప్రజలే వారికి గుణపాఠం చెప్తారని అన్నారు.

కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ గద్వాల టౌన్ ప్రెసిడెంట్ ఇసాక్,రాష్ట్ర మాజీ సర్పంచ్ల అధ్యక్షుడు అచ్చన్న గౌడ్, సీనియర్ నాయకులు డిటిడిసి నర్సింహులు, గట్టు మండలం అధ్యక్షుడు వెంకటస్వామి గౌడ్, ధరూర్ మండల అధ్యక్షుడు పటేల్ శ్రీనివాసులు, గద్వాల మండల అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ యు వ నాయకులు అంజి తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

**అవసరమైతే తప్ప ప్రయాణాలు చేయొద్దు**
**- తూప్రాన్ పోలీస్ డీఎస్పీ నరేందర్ గౌడ్**



**తూప్రాన్, ఆగస్టు 18 (జనం సాక్షి):** ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల కారణంగా అనేక చోట్ల కల్వర్ట్ లు, కట్టు కాలవలు పొంగి పోర్లడమే కాకుండా నీటి ప్రవాహానికి కొట్టుకుపోయే ప్రమాదం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్ తెలిపారు. రాగల 24 గంటల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వెల్లడించిన నేపథ్యంలో సోమవారం ఆయన తూప్రాన్ సీఐ రంగ కృష్ణ, శివంపేట ఎస్ఐలతో కలిసి శివంపేట మండల పరిధిలోని కల్వర్ట్‌లను పరిశీలించారు. పోలీసు అధికారులు తక్షణ మరమ్మతు చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖలకు సూచనలు అందజేశారు.

**భారీ వర్షాలతో పొంగిపొర్లుతున్న చెరువులు, కుంటలు**
**- మత్తడి వద్ద నీటి అందాలను ఆస్వాదిస్తున్న చిన్నారులు, యువకులు**

**రేగోడ్, ఆగస్టు 18 (జనంసాక్షి):**



గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు మండల పరిధిలోని చెరువులు, కుంటలు నిండుకుండలా మారి పొంగిపొర్లుతున్నాయి. భారీ వర్షాలు నేపథ్యంలో జగిర్యాల, కొండాపూర్ చెరువు భారీగా అలుగుపారడంతో ఆ దారి గుండా రాకపోకలు నిలిచిపోతున్నాయి. ఈ క్రమంలో రేగోడ్ పోలీసులు ఎప్పటికప్పుడు ఉదయం నుండి పర్యవేక్షిస్తూ బారికేళ్లను ఏర్పాటు చేస్తూ సాయంత్రం వరకు పికెట్ నిర్వహిస్తున్నారు. సాయంత్రం వరద తగ్గడంతో జగిర్యాల కొండాపూర్ చెరువు మత్తడి లో చుట్టుపక్కల గ్రామాల చిన్నారులను తల్లిదండ్రులు అలుగు మత్తడి వద్దకు నీటి అందాలను ఆస్వాదించేందుకు తీసుకువచ్చి మత్తడి వద్ద ఆటలాడుతూ కేరింతలు కొడుతూ గడుపుతున్నారు.

**రోడ్డుపై విరిగిపడ్డ చెట్లు తొలగించిన ఎస్సై నరేష్ కుమార్**



**రేవల్లి, ఆగస్టు 18 (జనంసాక్షి) :** గోపాల్ పేట్ నుండి బుద్దారం వెళ్లే రోడ్డు లో ఆదివారం రాత్రి కురిసిన వర్షానికి రెండు చెట్లు విరిగి రోడ్డు మీద పడ్డాయి. ఇట్టి విషయం తెలుసుకున్న గోపాలపేట ఎమ్మార్వో పాండు, గోపాల్ పేట్ ఎస్సై నరేష్ కుమార్ వారి సిబ్బంది కలిసి జేసీబీ సహాయంతో విరిగిన రెండు చెట్లని రోడ్డు మీద నుంచి తొలగించారు.

**పొంగుతున్నవాగులు.. నిలిచిపోయిన రాకపోకలు**

**మాగనూర్ ఆగస్ట్ 18 (జనం సాక్షి):** మండలంలోని పలు వాగులు పొంగి పొర్లు తుండడంతో రాకపోకలు నిలిచిపోయాయి, పాఠశాలలు బందు చేశారు. అటు గా ఎవరు వెళ్లకుండా పోలీసులు రక్షణగా నిలిచారు. మండలంలోని అడివి సత్యవార్ వెళ్లే రహదారి, వర్కూర్, నేరడగం నుంచి మక్తల్ వెళ్లే రహ దారిపై నుండి వాగులు పొంగి పొర్లు తున్నాయి. అటుగా ఎవరు వెళ్ల కుండా బ్రిడ్జి దగ్గర పంచాయతీ, రెవిన్యూ,పోలీసు సిబ్బంది రక్షణగా ఉన్నారు. ఎంపీడీవో శ్రీనివాస్ పంచాయతీ కార్యదర్శి తిమ్మప్ప హెడ్ కానిస్టే బుల్ అర్జున్‌లు మాట్లాడుతూ వరద ఉధృతి తగ్గే వరకు ఎవరూ రావద్దని స్పష్టం చేశారు.



**ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : సీఐ శివ శంకర్**

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):** ఎడతెరిపి లేని వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నారాయణపేట సి ఐ.శివశంకర్ సూచించారు. జిల్లా ఎస్పి యోగేష్ గౌతం ఆదేశాల మేరకు నారాయ ణపేట మండలంలోని పేరపల్ల వాగు పరిసరాల్లో వరద పరిస్థితులను ఎస్సై వెంకటేశ్వర్లుతో కలిసి పరిశీలించా రు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఎవరైనా వరద నీటి లో చిక్కుకున్నా, ప్రమాదకర పరిస్థితులు గమనించినా వెంటనే డయల్ 100 నంబర్ లేదా 24/7 పోలీసు కంట్రోల్ రూమ్ నంబర్ 87126 70399 కు సమాచారంకు లేదా లోకల్ టౌన్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

**నది పరివాహక ప్రాంతంలో అప్రమత్తంగా ఉండాలి : తహశీల్దార్**



**కృష్ణ, ఆగస్టు 18 (జనం సాక్షి):** కృష్ణ నది ఉధృతంగా సాగుతున్నదని ఈ సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కృష్ణ మండల తహశీల్దార్ శ్రీనివాసులు సూచించారు. నది పరివాహక ప్రాంతాల్లో నీ ప్రజలు నది వైపు వెళ్లవద్దని మత్స్య కారులు చేపలు పట్టేందుకు అసలు వెళ్లవద్దని తెలిపారు.

**పెద్దవాగును సందర్శించిన ఎంపీడీవో రాఘవ**



**మానవపాడు, ఆగస్టు 18 (జనం సాక్షి)**

జోగులాంబ గద్వాల జిల్లా, అలంపూర్ నియోజకవర్గంలోని.. మానవపాడు, అమరవాయి గ్రామాల మధ్య ఉధృతంగా ప్రవహిస్తున్న పెద్దవాగును మండల ఎంపీడీవో రాఘవ సోమవారం సందర్శించారు. వాగు ఫ్లోటింగ్ ఎక్కువగా ఉండడంతో రాకపోకలు ఎవరు చేయవద్దని ప్రజలకు సూచించారు. ఏదైనా అత్యవసర సమయం ఉన్న వాగు దాటినకనే చూసుకోవాలని తెలిపారు. అదేవిధంగా వాగు ప్రభావం తగ్గే వరకు రాకపోకలు చేయకుండా వాహన దారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అక్కడే రక్షణగా ఉన్న కానిస్టేబుల్ హరి బాబుకు సూచించారు. పంచాయతీ సెక్రటరీ శివ శంకర్, కార్యాలయ సిబ్బంది మహేష్, జగ్గుల శివ రాముడు పాల్గొన్నారు.

**58మదనాపురం ఆత్మకూరు మధ్య నిలిచిన రాకపోకలు**



**వనపర్తి బ్యూరో ఆగస్టు 18 జనంసాక్షి :** మదనాపురం ఆత్మకూరు ప్రధాన రహదారిపై మదనాపురం వద్ద ఊక చెట్టు వాగుపై నిర్మించిన కాజ్ వే పై సరళ సాగర్, శంకర సముద్రం వరద నీరు ప్రవహిస్తుంది. దీంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. వరదల వల్ల ఎలాంటి నష్టం వాటిల్లకుండా పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. కాజ్ వే దగ్గర వాహనాలు వెళ్లకుండా ఆంక్షలు విధించి ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు.

**వాగులు వంకలు ఉప్పొంగడంతో పాఠశాలలకు సెలవు**

**మానవపాడు, ఆగస్టు 18 (జనం సాక్షి)**

జోగులాంబ గద్వాల జిల్లా, మానవపాడు మండలంలో ఆదివారం రాత్రి నుంచి కురిసిన భారీ వర్షాల కారణంగా వాగులు, వంకలు ఉప్పొంగడంతో.. దీంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ బి యం సంతోష్ ఆదేశాల మేరకు, సోమవారం మండలంలోని అన్ని పాఠశాలలకు సెలవు ప్రకటించినట్లు ఎంఈఓ శివప్రసాద్ తెలిపారు. తహసిల్దార్ జోషి శ్రీనివాస్ శర్మ కలెక్టర్ ఆదేశాలను తెలియజేయడంతో.. ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## నిలిచిన నీరు.. అవస్థలు చూడు

**మొగుడంపల్లి, ఆగస్టు 18 (జనం సాక్షి):**



ఈ చిత్రంలో కనిపిస్తున్న దృశ్యం చూశారా... మొగుడంపల్లి మండల పరిధిలోని ఇప్పేపల్లి గ్రామ రహదారి విస్తరణ పనుల దుస్థితి. గత రెండు నెలల క్రితం పనులు ప్రారంభమైన అర్ధాంతరంగా నిలిచిపోవడంతో ఈ మార్గంలో ప్రజల అవస్థలు రెట్టింపు అయ్యాయి. వర్షం వచ్చినప్పుడు బురద మట్టి కారణంగా వాహనాలు జారి పక్కన పొలాల్లోకి తీసుకెళ్తున్నాయి. ప్రజలు ప్రతిరోజూ ఇక్కట్లు పడుతున్నారు. రహదారి విస్తరణ పనులు తొందరగా అయ్యేటట్లు చూడాలని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**అప్రమత్తంగా ఉండాలి : అదనపు ఎస్పీ**



**పాపన్నపేట,ఆగస్టు 18 (జనంసాక్షి):** వనదుర్గా ప్రాజెక్టు పరిసర ప్రాంతాలలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ప్రమాదాలు జరగకుండా చూడాలని మెదక్ జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ సూచించారు. సింగూరు ప్రాజెక్టు నుండి భారీ స్థాయిలో నీటిని వదలడంతో వనదుర్గమ్మ ఆలయం జలదిగ్బంధంలో చిక్కుకుంది. ఐదవ రోజు వరద ప్రవాహ పరిస్థితిని అదనపు ఎస్పీ స్థానిక ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నది పరివాహక గ్రామ ప్రజలు జాగ్రత్తగా ఉండేలా శాఖ పరమైన తగు చర్యల గూర్చి ఆరా తీశారు.



## ప్రాజెక్టులోకి భారీగా చేరుతున్న వరద నీరు

**ప్రాజెక్టు ఐదు గేట్లు ఎత్తి వేత**
**ప్రాజెక్టు నీటి సామర్థ్యం 29.917 టీఎంసీలు**

**సంగారెడ్డి ప్రతినిధి, ఆగస్టు 18 (జనం సాక్షి)**

జిల్లాలో వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు చెరువులు, కుంటలు, డ్యాంలలోకి వరద నీరు వచ్చి చేరుతోంది. దీంతో వానాకాలంలో వేసిన పంటలు పచ్చదనంతో కళకళలాడుతున్నాయి. అదే విధంగా జిల్లాలో ప్రధాన ప్రాజెక్టు అయిన సింగూరుకు భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. సింగూరు ప్రాజెక్టు నీటి సామర్థ్యం 29.917 టీఎంసీలు కాగా.. నాలుగు రోజులుగా భారీగా వరద వస్తుండడంతో అధికారులు దిగువకు విడుదల చేస్తున్నారు. సోమవారం 28,357 క్యూసెక్కుల ఇన్ఫ్లో రాగా, ఐదు గేట్లు ఎత్తి దిగువకు 43,634 క్యూసెక్కుల నీటిని వదిలారు. ప్రాజెక్టు పూర్తి నీటినిల్వ సామర్థ్యం 29.917 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 20.366 టీఎంసీలు ఉన్నట్లు ప్రాజెక్టు ఏఈ స్టాలిన్ వెల్లడించారు. జల విద్యుత్ కేంద్రం లోని రెండు టర్బైన్ల 7.5 ద్వారా 2180 క్యూసె క్కులు దిగువకు వెళ్తున్నట్లు అధికారులు వెల్లడించారు.

**ప్రాజెక్టు వద్ద సందర్శకుల సందడి..**

సంగారెడ్డి జిల్లా పుల్కల్, మునిపల్లి మండలాలలోని సింగూర్ ప్రాజెక్టు వద్దకు భారీగా సందర్శకుల సందడి నెలకొంది. 5 గేట్లు వదలడంతో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ప్రాజెక్టును చూడదానికి వచ్చారు. ప్రాజెక్టులోకి భారీగా నేను చేరుతుండడంతో ప్రాజెక్టుపైకి అధికారులు సందర్శకులను ఎవరిని అనుమతించడం లేదు. ప్రాజెక్టు వద్ద మునిపల్లి , పుల్కల్ పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.



## రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

**- బిఆర్ఎస్ యువ నాయకులు - జంగిలి ఆనంద్**

**వెల్దండ ఆగస్టు 18 ( జనంసాక్షి ) :** వెల్దండ మండల కేంద్రానికి చెందిన జంగిలి వసంత కు బీఆర్ఎస్ మండల నాయకుడు జంగిలి ఆనంద్ కృషి తో సీఎంఆర్ఎఫ్ ద్వారా 25,500 రూపాయల చెక్కు మంజూరైంది. దీంతో సోమవారం బీఆర్ఎస్ నాయకులు జంగిలి ఆనంద్ ఆధ్వర్యంలో చెక్కును వసంతకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి జ్యోతి నిరంజన్, మాజీ ఉపసర్పంచ్ జంగిలి నిరంజన్, మాజీ ఎంపీటీసీ లింగం ముదిరాజు, బీఆర్ఎస్ నాయకులు మాడుగుల శంకర్, ప్రవీణ్, సత్యం, పోలే అశోక్, రవి, ఈడుదులపల్లి శ్రీనివాస్, వెంకట్, రామచంద్రయ్య, సంజీవ, రాజు, దాసు, జగన్, రామస్వామి, ఆగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే యడ్మ కిష్టారెడ్డి 5వ వర్ధంతి వేడుకలు



**వెల్దండ ఆగస్టు 18 ( జనంసాక్షి ) :**
వెల్దండ మండలం కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర సోమవారం మాజీ ఎమ్మెల్యే యడ్మ కిష్టారెడ్డి 5 వర్ధంతి సందర్భంగా మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా కిష్టారెడ్డి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నిధి కరెంటు కష్టాలను దూరం చేసి రైతులకు సాగు నీరు అందించిన వ్యక్తి కిష్టారెడ్డి అని కొనియాడారు. రైతుల పాలిట రైతుబంధువుడు, కల్వకుర్తి నియోజకవర్గ ప్రజల సమస్యల సాధన కోసం నిరంతరం పోరాటం చేసిన ఉద్యమకారుడు ఎడ్మ కిష్టారెడ్డి అని బిఆర్ఎస్ నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పుట్టారామిరెడ్డి, మాజీ జెడ్పిటిసి రాములమ్మ జంగయ్య, మాజీ ఎంపీటీసీ జ్యోతి నిరంజన్, మాజీ ఉప సర్పంచ్ నిరంజన్, మాజీ సర్పంచ్ ప్రభాకర్, మాజీ సింగిల్ విండో చైర్మన్ మోహన్ రెడ్డి, మాజీ ఎంపిటిసి హనుమంతు నాయక్, ఆనంద్ కుమార్, సిర్సనగండ్ల శేఖర్ ,రవికుమార్, అశోక్, శ్రీనివాసులు ఎల్ఐసి, ప్రవీణ్, శ్రీను, రాజు, సత్యం, శంకర్, బిక్షపతి, శేఖర్, వెంకటయ్య,గెల్వయ్య, యాదగిరి, సైదులు, అనిల్, శివరాజ్,జాను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రేపల్లెగా మారిన కున్సి ఘనంగా శ్రీ కృష్ణ జన్మష్టమి వేడుకలు

**కృష్ణ, ఆగస్టు (జనం సాక్షి):**
కృష్ణ మండలం కున్సి గ్రామంలో ఆదివారం నారాయణ సేన ఆధ్వర్యంలో శ్రీ కృష్ణ జన్మష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎవుత్సవాలతో కున్సి మరో రేపల్లె గా మారింది.చిన్నారులు అద్భుతమైన శ్రీ కృష్ణ గోపికల వేషధారణలో పాఠశాల నుండి శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయం దగ్గరకు ఎద్దుల బండి పై శ్రీ కృష్ణుని ప్రతిస్ఠాపించి భజన కీర్తనలతో ఊరేగింపు కొనసాగించారు. అనంతరం శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయం దగ్గర ఏర్పాటు చేసిన ఉట్టి కార్యక్రమంలో చిన్నారులు. ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు తర్వాత రాధకృష్ణా వేషధారణలో వచ్చిన చిన్నారులకు అభిషేకం అనంతరం బహుమతులతో పాటు ప్రసాదాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# బీసీలను అన్ని విధాలుగా ఆదుకుంటాం

**ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ**

**- ముదిరాజ్ భవనానికి ఐదు లక్షల సహాయం**

**ఉప్పునుంతల ఆగస్టు18 (జనంసాక్షి)**
బీసీలను అన్ని విధాలుగా ఆదుకోవడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్షణమని డిసిసి అధ్యక్షులు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. ఉప్పునుంతల మండల కేంద్రం బిసి కాలనీలో ముదిరాజ్ కుటుంబ సభ్యుల ఆహ్వానం మేరకు ముదిరాజ్ భవన నిర్మాణాన్ని వారు సం దర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అలాగే నిర్మాణానికి గల నిధులను 5 లక్షల రూపాయలు తక్షణమే మంజూరు చేయడం జరుగుతుందని వారు హామీ ఇచ్చారు. అదేవిధంగా భవన నిర్మాణ కార్యక్రమానికి అన్ని విధాలుగా కృషి చేస్తానని వారన్నారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మ్మదిరాజ్ పెద్దలు యువకులు శాల్వా తో సన్మానం



చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కట్టానంత ముదిరాజ్ కుటుంబ సభ్యులు పెద్దలు, యువకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అదృశ్య ఆయుధంగా జియోస్పేషియల్ టెక్నాలజీ

**ఇస్రో మాజీ శాస్త్రవేత్త వై.పద్మజ**



**పటాన్చెరువు, ఆగస్టు18 (జనంసాక్షి)**
ఆధునిక యుద్ధంలో జియోస్పేషియల్ టెక్నాలజీని 'అదృశ్య ఆయుధం'గా భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) మాజీ సీనియర్ శాస్త్రవేత్త, ట్రిబుల్ ఐటీ పీహెచ్ డీ స్కాలర్ వై.పద్మజ అభివర్ణించారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో 'జియో-స్పేషియల్ ఆపరేషన్స్, రిమోట్ సెన్సింగ్ యొక్క అనువర్తనాలు' అనే అంశంపై సోమవారం ఆమె ఆతిథ్య ఉపన్యాసం చేశారు. అంతరిక్ష వారోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ, జియోస్పేషియల్ సాంకేతికత శత్రు స్థావరాలు, అక్కడి భూభాగ పరిస్థితులు, నిర్దిష్ట లక్ష్యాలను ఛేదించే ప్రణాళికలను రచించడానికి తోడ్పడుతుందని చెప్పారు. జియో భూమిని సూచిస్తుందని, స్పేషియల్ అనేది భూమిపై ఉన్న వస్తువుల రేఖాగణిత లక్షణాలను సూచిస్తుందన్నారు. నిర్ణయం తీసుకోవడం, ట్రాఫిక్ నిర్వహణ, పట్టణ-మౌలిక సదుపాయాల ప్రణాళిక, హిమానీనద పర్యవేక్షణ, ఎడారీకరణ, అటవీ నిర్మూలన అధ్యయనాలు, కాలుష్య ట్రాకింగ్, సరిహద్దు నిఘా, సముద్ర భద్రతలో జియోస్పేషియల్ టెక్నాలజీల కీలక పాత్రను ఆమె వివరించారు. రియల్ టైమ్ జియోస్పేషియల్ మ్యాపింగ్ ఇ-కామర్స్, ఫుడ్ డెలివరీ, రైడ్-షేరింగ్ ప్లాట్ ఫాముల వంటి ఆధునిక అనువర్తనాలకు శక్తినిస్తుందని పద్మజ తెలిపారు. లాజిస్టిక్స్ కంపెనీలు తమ రవాణా మార్గాలను మెరుగుపరచడానికి, ఇంధన వినియోగాన్ని తగ్గించడానికి జియోస్పేషియల్ విశ్లేషణలను ఎలా ఉపయోగిస్తాయో ఆమె వివరించారు. 1957 నుంచి అంతరిక్ష శిథిలాల సవాళ్ల గురించి పద్మజ ప్రస్తావిస్తూ, వాటిని సరిగా నిర్వహించకపోతే, అవి భవిష్యత్ అంతరిక్ష కార్యకలాపాలకు ఆటంకం కలిగిస్తాయని హెచ్చరించారు. జూలై 30న శ్రీహరికోట నుంచి ఇస్రో జీఎస్ఎల్వీ-ఈ16 ద్వారా జరిగిన ఉపగ్రహ ప్రయోగం గురించి, మానవ జీవితాన్ని, ప్రపంచ స్థిరత్వాన్ని గణనీయంగా పెంచుతున్న ఇతర కమ్యూనికేషన్, రిమోట్ సెన్సింగ్ ఉపగ్రహాల గురించి ఆమె విద్యార్థులకు విడమరిచి చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ ఎండీ అక్తర్ ఖాన్ అతిథిని స్వాగతించి, సత్కరించడంతో పాటు విద్యార్థులకు పరిచయం చేశారు.

## బ్రెయిన్ స్ట్రోక్‌తో రామగల్ల అంజయ్య మృతి

**చేర్యాల ఆగష్టు 18 (జనంసాక్షి) :** చేర్యాల పట్టణానికి చెందిన గౌతమి ఎడ్యుకేషనల్ సొసైటీ కరస్పాండెంట్ రామగళ్ళ అంజయ్య (60) బ్రెయిన్ స్ట్రోక్‌తో మృతి చెందారు.



సోమవారం పాఠశాలకు వెళ్లిన అంజయ్య ఒక్కసారిగా కుప్పకూలి పడిపోయాడు. గమనించిన పాఠశాల సిబ్బంది, కుటుంబ సభ్యులు హుటాహుటిన చేర్యాల పట్టణంలోని అక్షర ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆయన మృతి పట్ల రాజకీయ పార్టీల నాయకులు, ప్రముఖులు పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. తన కళ్ళముందే సోదరుడు అంజయ్య అకస్మాత్తుగా మరణించడంతో తమ్ముని మరణాన్ని తట్టుకోలేక జేఏసీ చైర్మన్ డా. పరమేశ్వర్ కన్నీటి పర్యంతమయ్యాడు. చైర్మన్ ను ఊరుకుంచడం ఎవరి తరమూ కాలేదు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

## గ్రామాల్లో పడకేసిన పారిశుధ్య పనులు

**- బిఆర్ఎస్ నాయకులు పరుశురాములగౌడ్**

**నంగునూర్, ఆగస్టు 18, (జనం సాక్షి)**
గ్రామాల్లో పారిశుధ్యం పడకేసిందని, ప్రజలు సీజనల్ వ్యాధులతో ఇబ్బంది పడతున్నారు స్పెషల్ ఆఫీసర్లు జాడే లేదు అని బిఆర్ఎస్ నాయకులు పరశురాములు గౌడ్ పేర్కొ న్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ప్రజలపై ప్రజారోగ్యంపై ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఇదేనా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆనాడు కేసీఆర్ గారి పాలనలో ప్రజలు సుభిక్షంగా ఉన్నారని, ప్రజా పాలన అని మార్పుతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ప్రజలను అనేక రకాలుగా ఇబ్బంది పెడుతూ చోద్యం చూస్తూ ఉందని ఇదే వైఖరి కొనసాగితే ప్రజాక్షేత్రంలో ప్రజల తిరుగుబాటు తప్పదు అని హెచ్చరించారు.



# వట్టిపల్లి నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా జగన్ గౌడ్



**వట్టిపల్లి ఆగస్టు 18 (జనం సాక్షి)**
మండల కేంద్రమైన వట్టిపల్లిలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా బాగయ్య గౌరవ అధ్యక్షుడిగా బి. దాసయ్య ,సతీష్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా ప్రభాకర్, కార్యదర్శిగా నరసింహారెడ్డి, కోశాధికారిగా షఫీ, సభ్యులుగా మోష, శ్రీశైలం, విజయ్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన కమిటీని శాలువలతో సత్కరించారు.



# నష్టపోయిన పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారుల బృందం



**న్యాల్ కల్, ఆగస్టు 18 (జనం సాక్షి) :**
జూలై మాసంలో, ప్రధానంగా వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు, వరద ఉధృతితో నష్టపోయిన పలు పంటలను మండల వ్యవసాయ అధికారుల బృందం పరిశీలించారు. సోమవారం మండల వ్యవసాయ అధికారి అభినాష్ వర్మ పర్యవేక్షణలో మండల వ్యవసాయ విస్తీర్ణ అధికారులు మండలంలోని బసంతాపూర్, రేజింతల్, ముంగి, హుమ్నాపూర్, మరియంపూర్, హద్దునూర్ (మండల వ్యవసాయ అధికారి పరిశీలన)తో పాటు తదితర గ్రామాల్లో అధిక వర్షం, వరద ఉధృతి తో దెబ్బతిన్న మినుము, పెసర, సోయా, పత్తి పంటలను పరిశీలించారు. ఈనెల18, సోమవారం వరకు మండలంలో దాదాపు 69 ఎకరాల మేరకు పలు పంటలు అధికంగా దెబ్బతిన్నాయని వ్యవసాయ అధికారి స్పష్టం చేశారు. దాదాపు 33 శాతం మేరకు దెబ్బతిన్న పంటలను పరిశీలించనున్నట్టు వ్యవసాయ అధికారి తెలిపారు. అధికంగా నష్టపోయిన పంటల వివరాలను ఆయా గ్రామాలకు చెందిన రైతులు వ్యవసాయ విస్తీర్ణ అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. క్షేత్రస్థాయిలో నేరుగా పంటలను వ్యవసాయ అధికారుల బృందం పరిశీలించనుందన్నారు.



**భారీ వర్షాలతో జాగ్రత్తలు పాటిస్తే అధిక దిగుబడి వస్తుంది**

**- మండల వ్యవసాయాధికారి గంగమలు**

**తూప్రాన్ ఆగస్టు 18 (జనం సాక్షి):**
రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు రైతులు తమ పంటల పట్ల తగు జాగ్రత్తలు పాటిస్తే పంటకు నష్టం జరగకుండా అధిక దిగుబడి వస్తుందని మండల వ్యవసాయ అధికారి గంగుమల్లు తెలిపారు. సాయ ంత్రం నుండి ఈరోజు ఉదయం వరకు కురిసిన భారీ వర్షాల మూలముగా రైతులందరికీ తూప్రాన్ మండల వ్యవసాయ శాఖ ద్వారా చేస్తున్న సూచనలను తప్పకుండా రైతులు పాటించాలని ఆయన కోరారు. ముఖ్య సూచనలు చేశారు.

**పత్తి పంటను పరిశీలించిన వ్యవసాయ అధికారి**



**రేగోడు, ఆగస్టు18 (జనంసాక్షి) :**
రేగోడు మండల పరిధి లోని దోసపల్లి, గజవాడ, పోచారం గ్రామాలలో సోమవారం నాడు మండల వ్యవసాయ అధికారి జావిద్ ఏఈఓ కావ్యతో కలిసి పత్తి పంటలను పరిశీలించారు. గత మూడు,నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు, రాబోయే రెండు రోజుల్లో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతులు పాటించాల్సిన వాతావరణ ఆధారిత వ్యవసాయ సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి రాక

**ఉర్కొండ ఆగస్టు 18, (జనం సాక్షి)**



మండలంలోని ఉరుకొండ పేటలో వెలసిన శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామీ దేవాలయలం చుట్టూ రేకుల షెడ్డు నిర్మాణం భూమి పూజ చేయడానికి జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి రానున్నారని ఆలయ ఈవో సత్య చంద్రారెడ్డి తెలియజేశారు. సందర్భంగా మాట్లాడుతూ శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానము యందు ప్రదక్షిణ షెడ్ ( ఆలయము చుట్టూ శాశ్వత రేకుల షెడ్) నిర్మాణము భక్తుల సహాయ సహకారముతో భూమి పూజ చేయు టకు ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి వస్తున్నారాని ధర్మకర్తల మండలి సభ్యులు, భక్తులు, గ్రామ పెద్దలు, గ్రామస్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆలయ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి కోరారు.

## పారిశుద్ధ్య నిర్వహణకు ప్రాధాన్యం ఇవ్వాలి

**- ఉర్కొండ ఎంపీడీవో కృష్ణయ్య**

**ఉర్కొండ ఆగస్టు 18 (జనం సాక్షి)**
వర్షాకాల నేపథ్యంలో గ్రామాలలో పారిశుద్ధ్య నిర్వహణకు ప్రాధాన్యం ఇవ్వాలని గ్రామ కార్యదర్శులకు ఎంపీడీవో సూచించారు. సోమవారం రోజు ముచ్చర్లపల్లి, మాదారం గ్రామాలను సందర్శించడం జరిగింది. ముచ్చర్లపల్లి గ్రామంలో వీధుల్లో పారిశుధ్యం నిర్వహణపై పంచాయతీ కార్యదర్శిని అడిగి వివరాలు తెలుసుకోవడం జరిగింది. కొన్ని కాలనీల్లో ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కలు, కంపచెట్లు ఏపుగా పెరిగినందున వాటిని తొలగించాలని పాములు ఇండ్లల్లోకి వస్తయని, భయాందోళనకు గురికావలసి వస్తున్నదని గ్రామస్తులు ఎంపీడీఓ దృష్టికి తీసుకురాగ వెంటనే అట్టి కంపచెట్లను తొలగించుటకు సంబంధిత ప్లాట్ల యజమానులకు నోటీసులు ఇచ్చుటకు పంచాయతీ కార్యదర్శికి తెలియజేయడం జరిగింది. త్రాగునీటి సమస్య పరిష్కారం కొరకు పంచాయతీ కార్యదర్శికి తెలియజేయడం జరిగింది. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను త్వరగా చేపట్టి పూర్తి చేసుకొనుటకు లబ్ధిదారులకు సూచనలు చేయడం జరిగింది. అనంతరం మాదారం గ్రామాన్ని సందర్శించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్నందున ఇండ్లు మంజూరు అయిన లబ్ధిదారులతో గ్రామ పంచాయతీ కార్యాలయం యందు సమావేశం నిర్వహించి ఈ వారంలో ఎక్కువ ఇండ్లు బేస్మెంట్ వరకు పనులు పూర్తి చేసుకొనుటకు సూచనలు చేయడం జరిగింది. అనంతరం సిర్సవాడ దగ్గర గల దుందుభి వాగు ప్రవాహం దగ్గరకు వెళ్లి ప్రజలు రాకపోకలు జరుగకుండా తీసుంటున్న తీరును అక్కడి పోలీస్ సిబ్బందిని అడిగి తెలుసుకోవడం జరిగింది. ఉపాధి హామీ పథకం క్రింద మాదారం రైతు పొలంలో మామిడి తోట పెంపకం కొరకు తీసిన గుంతలను పరిశీలించడం పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీఓ లక్ష్మణ్, ఏపీఓ నర్సింహా, హౌసింగ్ ఏఈ తరుణ్,పంచాయతీ కార్యదర్శి బాలస్వామి,పంచాయతీ కార్యదర్శి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



## భాధితులకు సత్వరం న్యాయం చేయండి

**- వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**



**వనపర్తి క్రైమ్ ఆగస్టు18 జనంసాక్షి**
ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయానికి వివిధ రకాల సమస్యలతో వచ్చిన 16 మంది భాదితుల సమస్యలను జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అడిగి తెలుసుకున్నారు. భాధితుల సమస్యల సత్వర పరిష్కా రానికి సంబంధిత అధికారులు తక్షణమే విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేకూర్చాలని ఆదేశించారు. జిల్లాలోని పలు పోలీస్టేషన్లలో నమో దైన కేసుల విచారణలో జాప్యం జరగకుండా వీలైనంత త్వరగా పరిష్క రించి బాధితులకు న్యాయం చేకూర్చాలని అధికారులను ఆదేశించారు.

## భారీ వర్షంతో అలుగులు పారుతున్నచెరువులు కుంటలు



**చిన్నశంకరంపేట, ఆగస్టు 18 (జనం సాక్షి)**
భారీ వర్షాలకు మండలంలో చెరువులో కుంటలు నిండాయి.సోమవారం మండలంలోని స్పెషల్ ఆఫీసర్ వెంకటయ్య ఎంపీడీవో దామోదర్ గ్రామపంచాయతీ సెక్రటరీలతో చెరువుల వద్దకు వెళ్లి పరిశీలించారు వర్షపు నీటితో చెరువులు కుంటలు నిండి నిండుకుండలా మారాయి. దీంతో చెరువులో నీరు అలుగులు పారుతున్నాయి. సూరారం ధర్పల్లి, జంగారాయి గ్రామంలో పర్యటించారు. రెడ్డి చెరువు అలుగు పాడుతుండడంతో గ్రామస్తులతో కలిసి పెద్ద చెరువు అలుగును వద్ద గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి కొబ్బరికాయలు కొట్టారు. అలాగే మండలంలో వివిధ గ్రామాలలో వర్షానికి ఇల్లు కోల్పోయిన బాధిత కుటుంబాలకు ఇళ్లను పరిశీలించారు.

## పాపన్న ఆశయాలను నెరవేరుస్తాం

**- మండల గౌడ సంఘం నాయకులు**



**ఉర్కొండ ఆగస్టు 18 (జనం సాక్షి)**
బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలను సిద్ధాంతాలను తూచా తప్పకుండా పాటిస్తామని ఉర్కొండ మండల గౌడ సంఘం నాయకులు ధీమా వ్యక్తం చేశారు. సోమవారం రొజు మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న 375 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సందర్భంగా మాట్లాడుతూ గోల్కొండ కోటపైన మొట్టమొదటిసారిగా బహుజన జండా ఎగరవేసిన బహుజన వీరుడు గౌడ కులానికి చెందిన సర్దార్ సర్వాయి పాపన్న బహుజనుల కోసం చేసిన కృషిని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు వెంకటయ్య గౌడ్, రాజేందర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, రవీందర్ గౌడ్,రమేష్ గౌడ్, వివేక్ గౌడ్, లక్ష్మణ్ కుమార్ గౌడ్, అరవింద్ గౌడ్, ఇదం గౌడ్ భాస్కర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**టేక్మాల్ మండల శాఖ ఆధ్వర్యంలో**

**టేక్మాల్, ఆగస్టు 18 (జనం సాక్షి)**
సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధన సమితి
టేక్మాల్ మండల శాఖ ఆధ్వర్యంలో శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి టేక్మాల్ మండల కేంద్రంలోని గాంధీ భవన్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టేక్మాల్ కాంగ్రెస్ మండల పార్టీ అద్యక్షులు నిమ్మ రమేష్,యువజన కాంగ్రెస్ అద్యక్షులు సంగమేశ్వర్ గౌడ్,వివిధ పార్టీల నాయకులు,ఆకులపల్లి పాపయ్య,రాజేష్ గౌడ్,నాయికోటి భాస్కర్, కమ్మరి సిద్దయ్య,మజర్,చింత రవి,అశిలి సాగర్,చల్ల అనిల్, సేవాలాల్,సకృ నాయక్,సర్దార్,సంతోష్,వివిధ గ్రామాల గౌడ సంఘం నాయకులు,మనోహర్ గౌడ్,సత్య గౌడ్,అనిల్ గౌడ్,తుకారం గౌడ్,నగేష్ గౌడ్, నాగరాజ్ గౌడ్,రాజు గౌడ్,సంపత్ గౌడ్,వెంకట్ గౌడ్,సాయిశేషు గౌడ్,తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వేడుకలు




**మహమ్మదాబాద్ /గండీడ్, ఆగస్టు18 (జనంసాక్షి) :** మండల కేంద్రంలో సోమవారం సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతిని పురస్కరించుకొని, భరత సింగ్ చిత్రపటాలకు పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీసీ సంఘం అధ్యక్షుడు వేణు గౌడ్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా వర్ష కాలాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు రైన్ కోట్లను అందజేశారు. బీసీ సంఘం అధ్యక్షుడు వేణుగౌడ్,మాజీ ఎంపీపీ శాంతిరంగ్య,మాజీ ఎంపిటిసి రాధిక, విష్ణువర్ధన్ రెడ్డి ఈ రాములు గౌడ్,వినోద్ గౌడ్, నరేందర్ గౌడ్,ప్రదీప్ రెడ్డి,మండల నాయకులు గ్రామ పెద్దలు పరిశుద్ధ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

**మొదటి బహుజన చక్రవర్తి శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణ**

**- సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ వితరణ దాత బాధగొని వీరయ్య గౌడ్**



**చారకొండ, ఆగస్టు 18(జనంసాక్షి):** చారకొండ మండల పరిధిలోని గోకారం గ్రామంలో ఏర్పాటు చేసిన శ్రీ శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఆవిష్కరించి రాష్ట్ర గౌడ నాయకులు ఆయిల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడారు. అనంతరం సింగిల్ విండో చైర్మన్ జెల్ల గురువయ్య, మాజీ జెడ్పిటిసి వెంకట్ గౌడ్ మాట్లాడారు. మండలాధ్యక్షుడు జమ్మికింది బలరాం గౌడ్, చుక్క అల్లాజి గౌడ్, మట్ట వెంకటయ్య గౌడ్, కల్వకుర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ సింగం విజయ్ గౌడ్, యూత్ అధ్యక్షులు ఎరుకల గణేష్ గౌడ్, వంగూరు రాజేష్ గౌడ్, సురేష్ దండు, నిరంజన్ గౌడ్, లింగమయ్య గౌడ్, బాలకృష్ణ గౌడ్, తదితరులు ఉన్నారు.



**చౌరస్తాలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు**

**మానవపాడు, ఆగస్టు 18 (జనం సాక్షి)**

ఉండవల్లి మండల పరిధిలోని.. అలంపూర్ చౌరస్తాలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను సోమవారం కంచుపాడు మాజీ సర్పంచ్ శేషన్ గౌడు పిలుపుమేరకు, వివిధ పార్టీల నాయ కులు, గౌడ నాయకులు హాజరై ఘనంగా నిర్వహించారు. మాజీ జోగులాంబ టెంపుల్ చైర్మన్ రవి ప్రకాష్ గౌడ్,నర్సన్ గౌడ్, రేఖ వెంకట్ గౌడ్, ఉట్కూరు నర్సన్ గౌడ్, తిరుపాల్ గౌడ్, విజయ్ గౌడు, హాజరై పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు. దామోదర్ గౌడ్, రాంబాబు, రామకృష్ణ గౌడు, శీను గౌడు, తక్షశిల ఆనంద్ గౌడు, కంచుపాడు నరసింహ యాదవ్, బిజ్జారం నరసన్న గౌడ్, తదితరులు పాల్గొన్నారు,

**ఖిల్లాలో ఘనంగా సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు**



**ఖిల్లా ఘనపురం, ఆగస్టు 18 (జనం సాక్షి) :** ఖిల్లా ఘనపురం సర్దార్ సర్వాయి పాపన గౌడ్ 375 వా జయంతి వేడుకలు స్థానిక బస్టాండ్ ప్రాంగణంలో సోమవారం గౌడ సంగం మండల నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలవేసి జయంతి వేడుకలను జరుపుకున్నారు. ఉద్దేశించి మండల అధ్యక్షులు చిన్న ఆంజనేయులు గౌడ్ మాట్లాడారు. గౌడ సంఘ మండల అధ్యక్షులు గోదా ఆంజనేయులు గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు డి విజయ్ కుమార్, మండల అధ్యక్షులు రాళ్ల కృష్ణయ్య, బిజెపి పార్టీ అధ్యక్షుడు బుచ్చిబాబు గౌడ్, మాజీ జెడ్పిటిసి సామ్య నాయక్, ఆగారం ప్రకాష్, మాజీ సర్పంచులు ఆర్ మన్యం గౌడ్, టి. కృష్ణయ్య గౌడ్, నాగేంద్ర గౌడు, అరుణ రాణి, సురేందర్, వడ్డెర సంఘం అధ్యక్షులు భూమయ్య, మాజీ ఎంపీటీసీ గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

**జోగిపేటలో ఘనంగా పాపన్న గౌడ్ జయంతి వేడుకలు**



**జోగిపేట ఆగస్టు 18 (జనంసాక్షి)**

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి వేడుకలు జోగిపేటలో ఘనంగా జరిగాయి గౌడ సోదరుల సమక్షంలో వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని హనుమాన్ చౌరస్తాలో సర్వాయి సర్దార్ పాపన్న గౌడ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే ఆయన సేవలను కొనియాడారు. జోగిపేట గౌడ కులస్తులు శంకరంపేట గోవర్ధన్ గౌడ్, కే రాజా గౌడ్ హెచ్ ప్రదీప్ గౌడ్ ఎస్ రాజ గౌడ్ ఎస్ అనిల్ గౌడ్ కే బాబా గౌడ్ ఎస్ రమేష్ గౌడ్ ఎస్ ప్రవీణ్ గౌడ్, ఎస్ ప్రేమ్ కుమార్ గౌడ్ ఎస్ అరుణ్ గౌడ్ ఎస్ మురళీకృష్ణ గౌడ్ కట్ట రాజు గౌడ్ ఎస్ గోవర్ధన్ గౌడ్ ఎస్ నవీన్ గౌడ్ ఎస్ వెంకటేష్ గౌడ్ ఎస్ తేజ గౌడ్ హెచ్ మనోహర్ గౌడ్ ఎస్ సురేష్ గౌడ్ ఎస్ నరేష్ గౌడ్ ఎస్ శ్రీనివాస్ గౌడ్ ఎస్ నితీష్ గౌడ్ కే సాయినాథ్ గౌడ్ కె నితీష్ గౌడ్ సోదరులు పాల్గొన్నారు.

**సర్వాయి పాపన్న జీవితం ఆదర్శం ఫ జడ్చర్ల గౌడ సంఘం**



**జడ్చర్ల, ఆగస్టు 18 (జనంసాక్షి):** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవిత ప్రతి ఒక్కరికి ఆదర్శమని జడ్చర్ల గౌడ సంఘాల నాయకులు పేర్కొన్నారు. సర్వాయి సర్దార్ పాపన్న గౌడ్ జయంతిని పురస్కరించుకొని సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని గౌడ ఫంక్షన్ హాల్ లో గౌడ సంఘం ఆధ్వర్యంలో జయంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజల కోసం సమాజ కోసం పోరాడిన వారిని ఎప్పుడు మర్చిపోవద్దని, జనం కోసం పోరాటం చేసిన మహనీయుడు పాపన్న గౌడ్ అని ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్ పర్సన్ యాదయ్య, పిఎసిఎస్ చైర్మన్ పాలెం సుదర్శన్ గౌడ్, కౌన్సిలర్లు ఉమా శంకర్ గౌడ్, చైతన్య గౌడ్, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి ఎడ్ల బాలవర్ధన్ గౌడ్, నాయకులు కృష్ణ యాదవ్, ఇంతియాజ్ ఖాన్, ఎడ్ల శ్రీనివాస్ గౌడ్, గౌడ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మురుగునీరు నిలువ ఉండకుండా చర్యలు చేపట్టాలి

**సంగారెడ్డి ప్రతినిధి, ఆగస్టు 18 (జనం సాక్షి)**




జిల్లాలో భారీ వర్షాలు కారణంగా చెరువులు కుంటలు పూర్తిగా నిండిపోయాయని, మురుగు నీరు నిల్వ ఉండకుండా అధికారుల చర్యలు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అన్నారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం అనంతరం వివిధ శాఖల అధికారుల తో అదనపు కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలో భారీ వర్షాలు పడినందున గ్రామాలలో ఎక్కడ కూడా మురుగు నీరు నిలవకుండా జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పంచాయతీరాజ్ సిబ్బంది అప్రమత్తతో వ్యవహరించాలని సూచించారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సబ్ సెంటర్లలో మందుల కొరత లేకుండా చూసుకోవాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలని సూచించారు.

## ట్రైబల్ హాస్టల్‌లో అధికారులు తనిఖీ

**మొగుడంపల్లి, ఆగస్టు 18 (జనం సాక్షి):** మొగుడంపల్లి మండలంలోని ట్రైబల్ వసతి గృహంలో సోమవారం అధికారులు ఆకస్మిక తనిఖీ చేశారు. తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో మహేష్, ఎంఈఓ జాఫర్ అలీ హాస్టల్‌కు వచ్చారు. హాస్టల్‌లోని మౌలిక సదుపాయాలను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. భోజనం నాణ్యత చూసేందుకు అధికారులు వారితో కలిసి భోజనం చేశారు. ఆహారం రుచి, నాణ్యత పరిశీలించి హాస్టల్ సిబ్బందిని సూచించారు. శుభ్రతతో కూడిన ఆహారం అందించాలన్నారు. విద్యార్థుల ఆరోగ్యం, చదువుకు ఇబ్బంది లేకుండా చూడాలని కోరారు.



## పులిమామిడి రాజును కలిసిన శాసన మండలి డిప్యూటీ చైర్మన్

**సదాశివపేట, ఆగస్టు 18 (జనం సాక్షి) :** సంగారెడ్డి జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు, సంగారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే కంటెస్టెంట్ అభ్యర్థి పులిమామిడి రాజును సోమవారం సదాశివపేట పట్టణంలోని పులిమామిడి రాజు నివాసంలో రాష్ట్ర శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ పులిమామిడి రాజును పరామర్శించారు. ఇటీవల పులిమామిడి రాజు మాతృమూర్తి పులిమామిడి బాగమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. మాతృవియోగంతో ఉన్న పులిమామిడి రాజును, ఆయన కుటుంబ సభ్యులను శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ పరామర్శించి, తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. అనంతరం బండా ప్రకాష్ పులిమామిడి బాగమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి పులిమామిడి రాజుకు ధైర్యం



చెప్పారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంఆర్ఓ బాల్ రాజ్, ఆర్.ఐ గంగాధర్, మామిళ్ల రాజేందర్, పట్నం మాణిక్యం, ముదిరాజ్ సంఘం నాయకులు మన్నాన్ పల్లి నారాయణ, మాజీ సర్పంచ్ గాడికానా విజయ్, సతీష్ ముదిరాజ్, మందుల వరలక్ష్మి, చాపల హన్మంతు, కంది మల్లేష్, మునిపల్లి రమేష్, మాజీ కౌన్సిలర్ సాతాని శ్రీశైలం,బి.ఆర్.యస్ నాయకులు పిల్లిగుండ్ల వీరేశం, ముబీన్, పి. ఎం. ఆర్ యువసేన నాయకులు రాగం అనిల్, తాలెల్మ రాము, మాలె శ్రీనివాస్, బగిలివిష్ణు, నర్సింలు గోల్డ్ స్మిత్, సోమశంకర్, అఖిల్ మొదలగు వారు పాల్గొన్నారు.

## శాంతియుతంగా పండుగలు జరుపుకోవాలి

**డీఎస్పీ సత్తయ్య గౌడ్**

**సదాశివపేట ఆగస్ట్ 18(జనం సాక్షి) :** రాబోయే గణేష్ ఉత్సవాలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని డి.ఎస్.పి కోరారు. సోమవారం పట్టణంలోని ఎన్ గార్డెన్‌లో సీఐ వెంకటేశం ఆధ్వర్యంలో ఉత్సవ కమిటీ , మండపాల,మత పెద్దల సభ్యులతో శాంతి కమిటీ సమావేశం నిర్వహి ంచారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా డీఎస్పీ హాజరై మాట్లాడుతూ ఈనెల 27న వినాయక చవితి ఉత్సవాలు ప్రారంభం అవుతుండడంతో వినాయక మండపాలు ఏర్పాటు చేసే భక్తులు, నిర్వాహకులు భక్తి శ్రద్ధలతో పండగ జరుపుకోవాలని కోరారు. గణేష్ మండపాల సమాచారాన్ని పోలీసు అధికారుల దృష్టికి



తప్పకుండా తేవాలని, తద్వారా మండపాల వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలిపే అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో సిఐ వెంకటేశం, ఉత్సవ కమిటీ సభ్యులు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు, మండపాల నిర్వాహకులు, హిందూ సంఘాల నాయకులు,ముస్లిం, మత పెద్దలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ సత్తా చూపాలి

### మాజీ ఎమ్మెల్యేలు మర్రి జనార్ధన్ రెడ్డి, జైపాల్ యాదవ్



**చారకొండ, ఆగస్టు 18 (జనంసాక్షి)**
స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ సత్తా చూపాలని మాజీ ఎమ్మెల్యేలు మర్రి జనార్దన్ రెడ్డి, జైపాల్ యాదవ్ నాయకులకు, కార్యకర్తకలు సూచించారు. సోమవారం నాడు మండల కేంద్రంలోని కేకేఆర్ ఫంక్షన్ హాల్ బిఆర్ఎస్ పార్టీ నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన నాగర్ కర్నూల్ మాజీ శాసనసభ్యులు మర్రి జనార్దన్ రెడ్డి, కల్వకుర్తి మాజీ శాసనసభ్యులు జయపాల్ యాదవ్, వెల్దండ పిఎసిఎస్ చైర్మన్ జూపల్లి భాస్కరరావు హాజరయ్యారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తనకు రాజకీయంగా జన్మనిచ్చిన కేసీఆర్ కు బిఆర్ఎస్ పార్టీకి కష్ట కాలంలో అండగా నిలవాల్సిన మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పార్టీని వీడిన కార్యకర్తలంతా ఏకతాటిపై నిలబడి బిఆర్ఎస్ పార్టీకి కెసిఆర్ కు అండగా నిలబడి దేశ రాష్ట్ర రాజకీయ విలువలలో మార్గదర్శకంగా నిలిచారని ఆయన అన్నారు. కార్యకర్తలకు అన్నివేళలా మేమంతా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. నాయకులు వస్తుంటారు,పోతుంటారు కానీ పార్టీకి ఎప్పుడు అండగా ఉండేది కార్యకర్తలే అని అన్నారు. కార్యకర్తలు లేకుంటే మేము లేమని అలాంటి కార్యకర్తల రాజకీయ భవిష్యత్తుతో విస్మరించడం దారుణమని, కార్యకర్తలు, నాయ కులపై ద్వేషం పెంచుకున్న ఏకైక నాయకుడు ఎవరైనా ఉన్నారంటే అతను ఒక గువ్వల బాలరాజు అయన ఆవేదం వ్యక్తం చేశారు. తన స్వార్ధ ప్రయోజనాలు, ఆస్తుల పరిరక్షణకై గువ్వల బాలరాజు పార్టీ కార్యకర్తలంతా చూపిన ఐక్యత భవిష్యత్తులో ఇలాంటి సంఘటనకు పాల్పడే వారికి హెచ్చరింకలాంటిదేనని ఆయన తెలిపారు. కార్యకర్తలను విమర్శించిన ఏ నాయకుడు బాగుపడ్డట్టు చరిత్రలో లేదని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనకై పుట్టిన ఉద్యమ పార్టీ బిఆర్ఎస్ అని ఉన్నారు.

కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాట్లాడుతూ స్వరాష్ట్ర సాధన అనంతరం 10 సంవత్సరాల కేసీఆర్ పాలనలో రైతన్నల సంక్షేమానికి కేసీఆర్ ప్రాధాన్యతను ఇవ్వడం వల్ల రైతుల ఆత్మహత్యలు ఆగిపోగా బూటకపు అలవికాని హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం 18 నెలల కాలంలో దాదాపు 600 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని రైతు ఆత్మహత్యలను తిరిగి చూస్తున్నామని కాంగ్రెస్ పాలన రాష్ట్రం అన్ని రంగాలలో తిరోగమనం పాలవుతుందని ఆయన అన్నారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో జడ్పిటిసి ఎంపీపీ స్థానాలతో పాటు అన్ని పదవులను వందకు కు వంద శాతం గెలిచి రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీని తిరిగి అధికారంలోకి తెచ్చేందుకు కార్యకర్తలు విభేదాలు వీడి, అందరినీ కలుపుకుంటూ సమరోత్సాహంతో, ఐక్యతతో కృషి చేయాలని పిలుపునిచ్చాడు. ఈ సమావేశంలో సింగిల్ విండో మాజీ చైర్మన్ గజ్జ యాదయ్య గౌడ్, శిరసనగండ్ల మాజీ సర్పంచ్ యాతం శీను, మాజీ సర్పంచ్ సత్తయ్య గౌడ్, టిఆర్ఎస్ మండల యూత్ ప్రెసిడెంట్ చండీశ్వర్ గౌడ్, శీను, మాజీ వైస్ ఎంపీపీ వెంకటేష్ గౌడ్, కమలాకర్ రావు,తన్నీరు రామకృష్ణ,అప్పల శేఖరగౌడ్, మండల మాజీ కోప్షన్ సలీం, బొమ్మరవోని రమేష్,జగపతి, తిరుపతయ్య, ప్రశాంత్, మహేష్ గౌడ్, బొడ్డు శ్రీశైలం, చారగొండ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, యువకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక నేరం కేసులో గోనూరు రమేష్ అరెస్ట్

### వనపర్తి సీఐ కృష్ణయ్య

**వనపర్తి బ్యూరో ఆగస్టు 18 జనంసాక్షి**
బ్యాంకులను మోసం చేసి కోట్ల రూపాయల రుణం పొంది ఆర్థిక నేరానికి పాల్పడిన కేసులో నిందితులకు, లబ్ధి చేకూర్చాలని చేసిన కుట్రలో భాగస్వామ్యం ఉండటంతో ఓ వ్యక్తిని వనపర్తి పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు.

వివరాల్లోకి వెళితే వనపర్తి పట్టణానికి చెందిన కానిస్టేబుల్ రాకేష్ కేసులో కుట్ర పూరితంగా వ్యవహరించినందుకు నిందితుడైన వనపర్తి పట్టణ వాసి గోనూర్ రమేష్ ను సోమవారం వనపర్తి పట్టణ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేసి బ్యాంకులను మోసం చేయడానికి బ్యాంక్ నుండి పొందిన రుణంతో వేరే ఆస్తులు కొని రాకేష్ కు సహకరించడం కోసం గోనూర్ రమేష్ ఏజిపిఏ చేసుకున్నట్లు గుర్తించామని సీఐ తెలిపారు.

రాకేష్ చేసిన ఆర్థిక నేరంలో గోనూరు రమేష్ కుట్రలో భాగస్వామ్యం ఉందని విచారణలో తేలినందున అతనిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించమన్నారు. ప్రభుత్వ సంస్థలు లేదా ప్రైవేటు సంస్థలను వ్యక్తులను ఉద్దేశపూర్వకంగా కుట్రచేసి మోసం చేస్తే ఎంతటి వారికైనా చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

# రాజ్యాధికారమే అంతిమ లక్ష్యంగా బీసీలు ఉద్యమించాలి

### - స్థానిక సంస్థల ఎన్నికలలో 42% బీసీలకు రిజర్వేషన్ అమలు చేయాలి - అన్ని జిల్లాలో త్వరలోనే సైకిల్ యాత్ర
### - జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వరికొలు శ్రీనివాస్

**సిద్దిపేట బ్యూరో, ఆగస్టు 18 (జనం సాక్షి)**
రాజ్యాధికారమే అంతిమ లక్ష్యంగా బీసీలు ఉద్యమించాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వర్కోలు శ్రీనివాస్ అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంల స్థానిక అమరవీరుల చౌరస్తాలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వరికొలు శ్రీనివాస్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా రాజ్యాంగంలో మనం రాసుకున్న సామాజిక న్యాయ సాధన కోసం, సమానత్వం కోసం జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య కృషి చేస్తున్నారనీ వరికోలు శ్రీనివాస్ పేర్కొన్నారు.
మంత్రుల శాఖల పంపిణీలో సహితం బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు.

స్థానిక సంస్థల ఎన్నికలు తక్షణమే నిర్వహించకపోతే ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో రాష్ట్రంలో బీసీ ఉద్యమం మరింత తీవ్రతరమవుతుంది అని హెచ్చరించారు.





# ప్రజావాణికి 40 ఫిర్యాదులు

**గద్వాల నడిగడ్డ,ఆగస్టు 18(జనం సాక్షి)**
ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 40 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఫిర్యాదులను స్వీకరించిన జిల్లా ఎస్పీ

**గద్వాల నడిగడ్డ,ఆగస్టు 18(జనం సాక్షి)**


ప్రజావాణి లో బాధితుల నుండి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించి వాటి పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి కృషి చెయ్యడం జరుగుతుందని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు అన్నారు. ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 10 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.

## అకాల వర్షాల వల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- ఎస్సై వెంకటేశ్వర్ గౌడ్**



**లింగాల ఆగస్టు 18 ( జనం సాక్షి) :** వాతావరణ పరిస్థితులు దృష్ట్యా ప్రజల ప్రమంతంగా ఉండాలని లింగాల మండల ఎస్సై వెంకటేశ్వర్ గౌడ్ అన్నారు. సిబ్బందితో కలిసి ప్రమాదకరంగా ఉండే స్థలాలను గుర్తించి పలు సూచనలు చేశారు. లింగాల పోలీస్ సిబ్బంది గ్రామ ప్రజలు యువకులు పాల్గొన్నారు.

## పౌర హక్కుల సంఘం మహేష్‌పై హత్యాయత్నం చేసిన దుండగులను శిక్షించాలి

**- దళిత, ప్రజాసంఘాల నాయకులు డిమాండ్**

**గద్వాల,ఆగస్టు 18 (జనంసాక్షి):** మల్దకల్ మండల పరిధిలోని ఎల్కూర్ గ్రామంలో పౌర హక్కుల సంఘం ఉమ్మడి జిల్లా కార్యవర్గ సభ్యులు మహేష్‌పై హత్య యత్నం చేసిన నీలి బీసన్నపై చట్టరీత్యా చర్య తీసుకొని వారిని కఠినంగా శిక్షించాలని వివిధ ప్రజా, దళిత సంఘ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారము సాయంత్రము ఎల్కూర్ గ్రామంలో నీలి బిసన్న అక్కడే మాట్లాడుతున్న మహేష్‌పై విచక్షణ రహితంగా కత్తితో దాడి చేయడంతో స్పృహ కోల్పోవడం జరిగిందని అక్కడున్నవారు వెంటనే స్పందించి గద్వాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు దళిత, ప్రజా సంఘాల నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆర్, హనుమంతు,దళిత ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ ఆర్. మోహన్, ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కో కన్వీనర్ శంకర ప్రభాకర్, పౌర హక్కుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు సుభాన్ తదితరులు ఖండించారు.



# శ్రావణమాసం చివరి సోమవారం ప్రత్యేక పూజలు







**వీరభద్రేశ్వ స్వామికి ఘనంగా లక్ష బిల్వార్చన**

**భక్తులతో కిటకిటలాడిన వీరభద్రేశ్వర దేవాలయం**

**రాయికోడ్,ఆగస్టు 18,(జనం సాక్షి)**
మండల కేంద్రమైన రాయికోడ్ లో వెలసిన శ్రీ భద్రకాళి సమేత వీరభద్రేశ్వర స్వామి దేవాలయం శ్రావణమాస చివరి సోమవారం కావడంతో భక్తులతో కిటకిట లాడింది. మన ప్రాంతం భక్తులతో పాటు కర్ణాటక మహారాష్ట్ర భక్తులు ఉదయం నుండే స్వామివారి దర్శనానికి బారులు తీరారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చైర్మన్ సతీష్ కులకర్ణి, ఈవో శివ రుద్రప్పల ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. ఆలయంలో భక్తులు తమ తమ మొక్కులను చెల్లించుకున్నారు. పలువురు అర్చకులు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులకు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. శ్రావణమాసం సందర్భంగా ప్రతిరోజు దేవాలయంలో భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహిస్తున్నారు.

ఘనంగా లక్ష బిల్వార్చన

మండల కేంద్రమైన రాయికోడులోని శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవాలయంలో శ్రవణ మాస ప్రారంభం నుండి లక్ష బిల్వర్చన కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి జంట 2500 రూపాయలు చెల్లించినట్లయితే నెల రోజులపాటు వారి పేరున వారి పేరున బిల్వర్చన పూజ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ధర్మకర్తల మండలి చైర్మన్ సతీష్ కులకర్ణి ఈవో శివ రుద్రప్పలు తెలిపారు ఈ లక్ష బిల్వర్చన కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి చాలామంది భక్తులు పాల్గొంటున్నారన్నారు. శ్రావణ మాస చివరి రోజు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహిస్తామని 2500 రూపాయలు చెల్లించిన ప్రతి జంటకు దేవాలయంకు పిలిచి పూజా కార్యక్రమాలు నిర్వహింపజేసి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేస్తామని చైర్మన్ ఈవోలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పాలకమండలి సభ్యులు అర్చకులు ఆయా గ్రామాల భక్తులు తదితరులు పాల్గొన్నారు.

**ఆలయంలో భక్తిశ్రద్ధలతో ప్రారంభమైన సప్తహా**

**మొగుడంపల్లి, ఆగస్టు 18 (జనం సాక్షి):**
మండల పరిధిలోని గోపన్ పల్లి గ్రామంలో ఆదివారం సప్తహా భజన కార్యక్రమం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు ప్రారంభించారు. ఈ కార్యక్రమం వారం రోజులపాటు జరుగుతుందని ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. ప్రతిరోజు ఉదయం నుండి సాయంత్రం వరకు భజన కీర్తనలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మండల పరిధిలోని గ్రామాలోంచి భజన మండలి కళాకారులు,భజన మండలి భక్తులు, గ్రామ పెద్దలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

**పాపన్నపేట ఈశ్వరాలయంలో ప్రత్యేక పూజలు**

**పాపన్నపేట,ఆగస్టు 18 (జనంసాక్షి) :**
శ్రావణమాసం చివరి సోమవారం పాపన్నపేట ఈశ్వరాలయంలో పద్మశాలి సంఘం సభ్యులు లింగాభిషేకం,కుంకుమార్చన,ఆంజనేయ స్వామికి చంద్రం,పత్రాభిషేకం,నవగ్రహ దేవతా మూర్తులకు పూజలు నిర్వహించారు. భక్తి శ్రద్ధలతో గ్రామ పుర వీధుల గుండా ఊరేగింపుగా భజన పాటలతో గోపాల కాల్వలు తీస్తూ వైభవంగా వేడుక నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా తూర్పు నాగేశ్వర్,కొడుపాక శివశంకర్, పడిగే కృష్ణ,కల్లేటి సంగమేశ్వర్,తూర్పురాజరాం,తూర్పురాజు,కొడు పాక దుర్గేష్,రాజారాం చంద్రం పాల్గొన్నారు.



**దేవాలయాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం**
**- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**



**పటాన్చెరు ఆగస్టు18 (జనం సాక్షి)**
నియోజకవర్గం పరిధిలో నూతన దేవాలయాల నిర్మాణాలకు, అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని రెండో వార్డులో రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయం లో నూతనంగా ఏర్పాటు చేసిన ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరై, ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ కౌన్సిలర్ కృష్ణ, ప్రమోద్ రెడ్డి, గోపాల్, రుశ్వంత్ రెడ్డి, తలారి రాములు, దాసు, ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు.

**ముస్త్యాల గ్రామంలో పలహారం బండి ఊరేగింపు**

**చేర్యాల (జనంసాక్షి) ఆగస్టు 18 :** మండలంలోని ముస్త్యాల గ్రామంలో "కురుమ యువసేన" ఆధ్వర్యంలో బోనాల పండుగ సందర్భంగా ఆదివారం సాయంత్రం అమ్మవారు, స్వామివార్లకు ఇష్టమైన నైవేద్యాలను తమ ఇంట్లోవండి, వాటిని బళ్లలో పెట్టుకొని గుడికి బయలుదేరారు. అమ్మవారి గుడికి ప్రదక్షిణలు చేసి, నైవేద్యాలను దేవుళ్లకు సమర్పించి, ప్రసాదంగా కొంత ఇంటికి తెచ్చుకున్నారు. ఫలహారం బండి మహాప్రసాదాన్ని గ్రామస్తులకు పంచిపెట్టారు.






## కృష్ణవేణి (మాంటిస్సోరి) హైస్కూల్‌లో షీ టీం అవగాహన

**హుస్నాబాద్, ఆగస్ట్ 18(జనంసాక్షి)**
హుస్నాబాద్ పట్టణంలోని కృష్ణవేణి మాంటిస్సోరి హైస్కూల్‌లో షీ టీం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై లక్ష్మారెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సామాజిక మాధ్యమాల్లో చాలా జాగ్రత్తగా వ్యవహరించాలని, మన సంక్షిప్త సమాచారం ఎట్టి పరిస్థితుల్లో అపరిచితులతో పంచుకోవద్దని సూచించారు. ఎవరైనా వేధింపులకు పాల్పడితే వెంటనే తమకు సమాచారం అందించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ అలీ మహమ్మద్, షీ టీం బృందం స్వప్న, క్రిష్ణ ,డైరెక్టర్లు కె. రవీందర్, షాజు థామస్, పాఠశాల ప్రిన్సిపాల్ అబ్దుల్ మన్నన్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సు ఢీకొని మహిళ మృతి




**పటాన్చెరు ఆగస్టు 18 (జనంసాక్షి) :** పటాన్చెరు నుండి సంగారెడ్డి వైపు వెళ్తున్న ద్విచక్ర వాహనాన్ని ఆర్టీసీ బస్సు డ్రైవర్ వేగంగా అజాగ్రత్తగా వెనకవైపు నుండి ఢీకొనడంతో ఒక మహిళ అక్కడికక్కడే మృతి చెందగ యువకుడికి గాయాలు అయిన సంఘటన పటాన్చెరు పోలీస్ స్టేషన్ పరిధిలోని జాతీయ రహదారి లకడారం చౌరస్తాలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సంగారెడ్డి జిల్లా నిజాంపేట మండలం బాచుపల్లి గ్రామానికి చెందిన వడ్డే సంతోషి 48 వయసుగల మహిళ తన కుమారుడు వడ్డే పరమేష్ తో కలిసి పని నిమిత్తం పటాన్చెర మండలం ఇస్నాపూర్ గ్రామానికి వచ్చి తిరిగి ద్విచక్ర వాహనం టి ఎస్ 15ఈ డబ్ల్యు 8167 పై సోమవారం నాడు వెళ్తుండగా లకడారం చౌరస్తా జాతీయ రహదారిపై వెనక నుండి పటాన్చెరు నుండి పిట్లం వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు డ్రైవర్ అజాగ్రత్తగా వేగంగా నడుపుతూ ఢీకొట్టడంతో బస్సు కిందపడి మహిళా అక్కడికక్కడే మృతి చెందిందని,శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ఆల్బెండజల్ తోనే నులిపురుగుల నివారణ

**- డాక్టర్ ఉదయ్ కుమార్**

**నంగునూరు ఆగస్టు 18 (జనం సాక్షి)**
ఆల్బెండజల్ మాత్రల ద్వారానే నోలిపురుగుల నివారించవచ్చని రాజగోపాల్ పేట పి హెచ్ సి డాక్టర్ ఉదయ్ కుమార్ అన్నారు. జాతీయ నులిపురుగుల దినోత్సవం పురస్కరించుకొని మాప్ అప్ డే కార్యక్రమంలో భాగంగా సోమవారం నంగునూరు మండలం పాలమాకుల పాఠశాలల్లో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేసి మాట్లాడారు. హెచ్ ఈ ఓ స్వామి, పాఠశాల ప్రిన్సిపల్ వర్గీస్, కరస్పాండెంట్ సత్యం, ఎఎన్ఎం పద్మ, హెల్త్ అసిస్టెంట్ మహేందర్, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

